www.epaper.asthram.com

సామాన్యుడి అస్త్రం


తెలుగు దినపత్రిక

శుక్రవారం 12 డిసెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 76 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## భారత జీడీపీ వృద్ధి అంచనాలను పెంచిన ఆసియా అభివృద్ధి బ్యాంకు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత వృద్ధి అంచనాలను సవ రిస్తున్నట్టు ఆసియా అభివృద్ధి బ్యాంకు(ఏడీబీ) బుధవారం ప్ర కటనలో వెల్లడించింది. ఇటీవ ల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలు, ఫలితంగా పెరిగిన దేశీయ వినియోగం కారణంగా దేశ జీడీపీ మెరుగుపడిందని ఏడీబీ అభిప్రాయపడింది. అందుకే 2025-26లో దేశ జీడీపీని గతంలో అంచనా వేసిన 6.5 శాతం నుంచి 7.2 శాతానికి పెంచుతున్నట్టు పేర్కొంది. భారత్ వేగవంతమైన వృద్ధి కారణంగా మొత్తం ఆసియా ప్రాంత వృద్ధి కూడా గతంలో అంచనా వేసిన 4.8 శాతం నుంచి 5.1 శాతం పెరిగేందుకు సహాయప డుతుంది.



## ఆర్థిక వ్యవస్థలో నగదు లభ్యత పెంచేందుకు చర్యలు

- రూ.50 వేల కోట్ల బాండ్లు కొనుగోలు చేసిన ఆర్బీఐ
- తొలి విడతగా రూ. 50,000 కోట్ల ప్రభుత్వ బాండ్ల కొనుగోలు
- మొత్తం రూ. లక్ష కోట్ల నగదును వ్యవస్థలోకి పంపనున్న ఆర్బీఐ
- బ్యాంకులకు తగినంత నగదు అందిస్తామని ఆర్బీఐ గవర్నర్ హామీ



## అమిత్ షా తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నారు

- ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చ సమయంలో అమిత్ షా ఆందోళనగా, ఒత్తిడికి గురైనట్లు కనిపించారని
- ఆయన చేతులు వణుకుతున్నాయి. ఆయన వాడిన భాష కూడా సరిగా లేదు.
- సభలో తాను ఏం మాట్లాడాలో అన్నది ఎవరూ నిర్దేశించలేరు
- ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

# ఇంటర్నేషనల్ స్టార్లు రాబోతున్నారు



- కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించిన సీఎం
- రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదన్న రేవంత్ రెడ్డి
- నన్ను కూడా అతిథిగానే పిలిచారు

**హైదరాబాద్**

హైదరాబాద్‌లో జరగబోయే మెస్సీ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో పలు విషయాలపై మాట్లాడారు. ఈ నెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ దిగ్గజ క్రీడాకారుడు లియోనల్ మెస్సీ హైదరాబాద్‌కు వస్తున్నారని, ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. నన్ను కూడా అతిథిగానే పిలిచారు : తనను కూడా ఒక అతిథిగా మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు పిలిచారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. ప్రపంచంలోనే ప్రముఖ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్‌కు వస్తున్నందున ప్రభుత్వం నుంచి పూర్తి - మిగతా3లో

## నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది

- 'కోర్టు నాకు ఎన్‌బీడబ్ల్యు జారీ చేయలేదు
- నాన్ బెయిలబుల్ వారెంట్.. తప్పుడు ప్రచారమన్న కొండా సురేఖ
- వచ్చే ఏడాది ఫిబ్రవరి 5న కోర్టుకు రావాలని చెప్పింది




**హైదరాబాద్**

తనకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యిందన్న కథనాలపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ సీరియస్ అయ్యారు. తనకు ఎలాంటి వారెంట్ జారీ కాలేదని.. కోర్టుకు హాజరు కావాలని మాత్రమే కబురు అందిందని స్పష్టత ఇచ్చారు. ఈ క్రమంలో తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని మండిపడ్డారామె. ఇదిలా ఉంటే.. - మిగతా3లో

## అలా అయితే వంటింటి ఆయుధాలతో సిద్ధంగా ఉండండి

- మహిళలకు మమతా బెనర్జీ పిలుపు
- ఎస్ఐఆర్ పేరుతో పేర్లు తొలగిస్తే కిచెన్ టూల్స్‌తో సిద్ధంగా ఉండాలన్న మమతా బెనర్జీ






## తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు

- జగిత్యాలలో తల్లిపై కూతురు విజయం
- తొలి విడతలో 3,834 సర్పంచ్ పదవులకు ఎన్నికలు
- 776 మంది కాంగ్రెస్, 312 మంది బీఆర్ఎస్, 63 మంది బీజేపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు
- కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లెలో తల్లి గంగవ్వపై కూతురు సుమలత 91 ఓట్లతో విజయం

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. సాయంత్రానికి వెలువడిన ఫలితాల సరళిని పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధించారు. జగిత్యాల జిల్లా - మిగతా3లో

# దూకుడు పెంచాలి

**రూ.1.40 లక్షల కోట్లు ఆదా!**



- గ్రూపు తగాదాలు వీడి ఐకమత్యంతో పని చేయాలి
- తెలంగాణ బీజేపీ ఎంపీలకు ప్రధాని మోదీ క్లాస్
- తెలంగాణలో పార్టీ ఎందుకు వెనుకబడింది
- 8 మంది ఎంపీలు ఉన్న ప్రధాన ప్రతిపక్షంగా ఎందుకు ఎదగలేకపోతున్నారు?
- ప్రజల్లో పార్టీకి ఆదరణ ఉన్నా నాయకులు పనిచేయకపోవడంపై అసంతృప్తి
- కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండండి

**ఢిల్లీ**

తెలంగాణ బీజేపీ ఎంపీలు మరింత యాక్టివ్‌గా ఉండాలంటూ వారికి ప్రధాని నరేంద్ర మోదీ క్లాస్ పీకారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించాలన్నారు. గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే అవకాశం మిస్సయింది. అది నాకు చాలా ఆవేదన కలిగించిందంటూ ఎంపీలతో మోదీ అన్నారు. తెలంగాణలో పార్టీ ఎందుకు వెనుకబడింది. 8 మంది ఎంపీలు ఉన్న ప్రధాన ప్రతిపక్షంగా ఎందుకు ఎదగలేకపోతున్నారు? అంటూ ప్రధాని మోదీ ప్రశ్నలు గుప్పించారు. ప్రజల్లో పార్టీకి ఆదరణ ఉన్నా నాయకులు పనిచేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ.. గ్రూపు తగాదాలు వీడి ఐకమత్యంతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో పార్టీ బలపడేలా దూకుడుగా పని చేయాలని సూచించారు. ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించాలి. కేంద్ర ప్రభుత్వ - మిగతా3లో

## ఒకే గొడుగు కిందకు టెన్త్, ఇంటర్

- 'తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు'
- పాఠశాల విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు
- ఇక నుంచి పది, ఇంటర్ విద్యకు ఒకటే బోర్డు
- తెలంగాణ రైజింగ్ దార్శనిక పత్రంలో కీలక ప్రతిపాదన
- విద్యేతర ఉపాధ్యాయులకు ప్రాధాన్యం




**హైదరాబాద్**

తెలంగాణలో గ్లోబల్ సమ్మిట్ అనంతరం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నీ ఆచరణలోకి వస్తున్నాయి. పాఠశాల విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి. ఇంత వరకు పదో తరగతికి ఎస్ఎస్సీ, ఇంటర్‌కు ఇంటర్మీడియట్ బోర్డులు పని చేస్తున్నాయి. విద్యార్థులు వాటి ద్వారానే - మిగతా3లో

# హైదరాబాద్ గ్లోబల్ సినీ హబ్..
# రేవంత్‌తో చిరంజీవి ప్లాన్!

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో రెండు రోజులునిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబస్ సమ్మిట్ ముగిసింది. రెండో రోజు అనేక మంది సినీ ప్రముఖులు హాజరయ్యారు. భారీగా పెట్టుబడులకు వ్యాపారులు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు. ఇక ఈ సమ్మిట్‌కు సినిమా ఇండస్ట్రీ ప్రతినిధిగా వచ్చానని చెప్పిన చిరంజీవి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విజన్‌ను ప్రశంసించారు. ఇండస్ట్రీ విజన్ చాలా బాగుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్, అజయ్ దేవగన్ వంటి ప్రముఖులు ఆధునిక స్టూడియోలను ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.గ్లోబల్ సమ్మిట్ వేదికపై అన్ని భాషల సినిమాలకు స్థానమివ్వాలని, హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో ఒక సినిమా హబ్‌గా తీర్చిదిద్దాలని రేవంత్ రెడ్డి సంకల్పం ప్రతిష్ఠాత్మకమైందని చిరంజీవి అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కూడా వినోద రంగ అభివృద్ధికి వేవ్స్ కార్యక్రమం ద్వారా సహకారం అందిస్తున్నారు.సినీరంగానికి సంబంధించిన 24 శాఖలకు సంబంధించిన నైపుణ్య అభివృద్ధి కోసం ప్రత్యేక శిక్షణ సంస్థ అవసరమని చిరంజీవి సూచించారు. దీనితో తెలంగాణ వినోద రంగంలో యువ ప్రతిభలకు మంచి అవకాశాలు లభిస్తాయని విశ్వసిస్తున్నారు. హైదరాబాద్ అందుబాటులో ఉన్న వనరులు, ట్రాన్స్‌పోర్ట్, మల్టీ లాంగ్వేజ్ కారణంగా గ్లోబల్ సినిమాల షూటింగ్‌కి అనువైన వాతావరణమని మెగాస్టార్ అభిప్రాయపడ్డారు.ఈ విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సినీ పరిశ్రమపై గౌరవం, వారి విజయం ప్రశంసలను మెగా స్టార్ చిరంజీవి ముఖ్యంగా ప్రచారం చేశారు.రెండు రోజుల కార్యక్రమం సక్సెస్ అయింది. మొదటి రోజు 3 లక్షల కోట్ల పెట్టుబడులు రాగా, రెండో రోజు మరో రూ.2 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయి. ఈమేరకు దేశీయ, అంతర్జాతీయ సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. మొత్తంగా సీఎం రేవంత్ తన 2047 విజన్ డాక్యుమెంట్‌తో పెట్టుబడిదారులను ఆకట్టుకున్నారు.


కోర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా..

తెలంగాణ ప్రభుత్వం గ్లోబల్ సమిట్‌లో అంచనా వేసిన రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటులో రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన ప్రణాళికలు ప్రతిపాదించబడ్డాయి. ఈ అభివృద్ధి వ్యూహం 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.డాక్యుమెంట్‌లో రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించి (కోర్: నగర పరిసరాలు, ప్యూర్: పెద్ద పట్టణాలు, రేర్: గ్రామీణ వ్యవసాయ ప్రాంతాలు) ప్రతి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఈ విధానం పేదరిక నిర్మూలన, పెట్టుబడుల ఆకర్షణ, పాలనా పారదర్శకత వంటి అంశాలను కేంద్రీకరించి సమగ్ర సాంకేతిక, సామాజిక ప్రగతిని లక్ష్యంగా పెట్టుకున్నది.తయారీకి రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లక్షల మందికి పైగా ప్రజలను సలహా కోసం అనుమతించి, అభిప్రాయాలు సేకరించింది. ప్రజల భాగస్వామ్యం కారణంగా ఈ డాక్యుమెంట్ నమ్మదగిన, సమర్థవంతమైన మార్గదర్శకంగా నిలిచి, తెలంగాణ అభివృద్ధి పథం అంతర్జాతీయ పాఠ్యాంశంగా మారడం సాధ్యమవుతుందన్న విశ్వాసం ఉంది.సమిట్‌లో పాల్గొన్న అంతర్జాతీయ ఆర్థిక నిపుణులు, పారిశ్రామిక వేత్తలు తెలంగాణ మోడల్‌ను విశిష్టతగా అభిప్రాయపడ్డారు. ప్రత్యేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం, పెట్టుబడుల అందుబాటు వద్ధి, సాంకేతిక పరిజ్ఞాన వాతావరణం ప్రతిష్ఠాత్మకంగా పొందుపరిచారు. భారత్ ఫ్యూచర్ సిటీ, డ్రైపోర్ట్, బుల్లెట్ రైలు ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్లు వంటి ఆధునిక మౌలిక నిర్మాణాలు రాష్ట్ర ప్రగతికి కీలక మార్గదర్శకాలుగా మారతాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రాజెక్టులు పెట్టుబడులు, పరిశోధన, ప్రగతి వాతావరణాల్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.వివిధ వర్గాల సంక్షేమం, ఆరోగ్యం, విద్య, నైపుణ్య అభివృద్ధి, జీవనోపాధి విషయాలను ప్రధాన ప్రముఖ అంశాలుగా ఉంచి సమగ్ర సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల శుభ్రత, టూరిజం అభివృద్ధి వంటి రంగాలు కూడా దీర్ఘకాలిత లక్ష్యాలుగా పేర్కొన్నాయి.ప్రభుత్వం పలు కంపెనీలతో పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చి, వ్యాపార వాతావరణాన్ని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటోంది. తెలంగాణలో అభివృద్ధితో ప్రతి ప్రాంతానికి, ప్రతి వర్గానికి అవకాశాలు అందాలని స్పష్టంగా భావిస్తోంది. మొత్తంగా రేవంత్ విజన్ డాక్యుమెంట్ జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు, వ్యాపారుల ప్రశంసలు అందుకోవడంతోపాటు రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను రాబట్టింది.



# ఆ నగరం చుట్టూ 70 కి.మీ రింగు రోడ్డు..
# మార్చిలో పనులు ప్రారంభం, మారనున్న రూపురేఖలు

**వరంగల్ :** వరంగల్ నగరానికి మహర్దశ పట్టనుంది. దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న 70 కిలోమీటర్ల రింగురోడ్డు నిర్మాణానికి వచ్చే ఏడాది మార్చి నాటికి శంకుస్థాపన జరగనుంది. మిగిలిన 41 కిలోమీటర్ల దక్షిణ భాగం నిర్మాణంపై కేంద్రం సానుకూలత చూపడంతో.. ఔఊ-563 విస్తరణతో కలిపి ఈ పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయి. తెలంగాణ రెండో రాజధానిగా రూపుదిద్దుకుంటున్న వరంగల్ పట్టణానికి మహర్దశ పట్టనుంది. నగరం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి త్వరలోనే మోక్షం లభించనుంది. ఇటీవల నర్సంపేటలో జరిగిన ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఏడాది మార్చి నెలాఖరు కల్లా వరంగల్ రింగురోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనతో దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న ఈ రోడ్డు నిర్మాణంపై ఆశలు చిగురించాయి. 70 కిలోమీటర్ల మేర ప్రతిపాదించబడిన ఈ రింగురోడ్డులో.. గతంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా కేవలం 29 కిలోమీటర్ల ఉత్తర భాగం మాత్రమే పూర్తి అయింది. మిగిలిన 41 కిలోమీటర్ల దక్షిణ భాగం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఇంతకాలం కేంద్రం నుంచి సానుకూల స్పందన లభించలేదు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్రం పరిశీలనలోకి తీసుకుంది.ఉమ్మడి రాష్ట్రంలోనే వరంగల్ నగరం చుట్టూ 70 కిలోమీటర్ల రింగురోడ్డు ప్రతిపాదన వచ్చింది. ఆ సమయంలో జిల్లాల్లో అవుటర్ రింగురోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలు లేవు. నేషనల్ హైవే-163 రహదారి ములుగు-ఏటూరునాగారం మీదుగా ఛత్తీస్‌గఢ్‌లోని భూపాలపట్నానికి వెళ్లాల్సి రావడంతో వరంగల్ నగరం మధ్యలో ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఉండేందుకు బైపాస్ నిర్మాణం ఆలోచన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అవుటర్ రింగురోడ్డు ఆలోచనను కేంద్రానికి చెప్పగా.. ఎన్‌హెచ్-163 రెండు రాష్ట్రాల మధ్య కీలకమైన రోడ్డు కావడంతో మొత్తం ఔటర్‌ను చేపట్టలేమని కేంద్రం తెలిపింది. కేవలం బైపాస్ అవసరమైన భాగం వరకు మాత్రమే అంటే 29 కిలోమీటర్ల అవుటర్ రోడ్ నిర్మాణానికి ఎన్‌హెచ్‌ఏఐ అంగీకరించి పూర్తి చేసింది. జగిత్యాల మీదుగా ఖమ్మం వైపు వెళ్లే ఔఊ-563 రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ రహదారి కూడా వరంగల్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నందున భవిష్యత్తులో మళ్లీ ట్రాఫిక్ సమస్య ఏర్పడే అవకాశం ఉంది. ఈ క్రమంలో మళ్లీ బైపాస్ ఆలోచన చేయాల్సి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం మిగిలి ఉన్న అవుటర్ దక్షిణ భాగం నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్రాన్ని కోరింది. దీంతో ఔఊ-563 నాలుగు లైన్ల విస్తరణ పనులతో కలుపుకొని బైపాస్ స్థానంలో రింగురోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు అందాయి. మిగిలిన 41 కిలోమీటర్లలో సుమారు 33 కిలోమీటర్ల అవుటర్ భాగం నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ 70 కిలోమీటర్ల రింగురోడ్డు పూర్తి అయితే వరంగల్ పట్టణం మరింత అభివృద్ధి చెందనుంది.



## ఒకే గొడుగు కిందకు టెన్త్, ఇంటర్

-మొదటిపేజీ తరువాయి

పరీక్షలు రాసి, ఫలితాలు తెలుసుకుంటున్నారు. కానీ ఇప్పుడు ఈ పద్ధతిలో నూతన మార్పులు రానున్నాయి. ఈ రెండింటిని కలిపేసి "తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు" పేరిట ఒకటే ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ రైజింగ్ దార్శనికత పత్రం- 2047లో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పుడు ఒకే బోర్డు : పాఠశాల విద్యా విధానంలో సంస్కరణలకు సర్కార్ సిద్ధమైంది. ఈ మేరకు పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యను ఒకే బోర్డు కిందకు తేవాలని నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం సైతం కొన్నేళ్లుగా రెండు బోర్డులు ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది. దేశవ్యాప్తంగా కేవలం ఆరు రాష్ట్రాల్లోనే వేర్వేరు బోర్డులున్నాయని ఇటీవల కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ వెల్లడించారు.

**తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు**

ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఒకే బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు ప్రతిపాదించింది. అందుకు గానూ పాఠశాలల్లో కొన్ని మార్పులు చేయనున్నారు. విద్యా ప్రమాణాలు, నాణ్యత, గుర్తింపునకు సంబంధించి అన్ని రకాల పాఠశాలల కోసం తెలంగాణ స్కూల్ స్టాండర్డ్స్ అథారిటీని ఏర్పాటు చేస్తారు. పరీక్షల విధానం, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించే విధానాల్లో మార్పులు చేయనున్నారు. ఇలా కొత్త విధానాలతో రాష్ట్రంలో నూతన పద్ధతులను ప్రవేశపెట్టనున్నారు. ఉపాధ్యాయ - విద్యార్థుల నిష్పత్తి ఆధారంగా టీచర్లు ఎక్కడ అవసరమైతే అక్కడ నియమిస్తారు. ఏటా జిల్లా, మండల స్థాయుల్లో టీచర్ల మిగులు, లోటుపై సమీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత టెక్నాలజీ ఆధారంగా ఆటోమేటిక్‌గా బదిలీ చేస్తారు. ఉపాధ్యాయ నియామకాలను ప్రభుత్వ పాఠశాలల్లో అవసరం మేరకు చేపడతారు. కేవలం ప్రధాన సబ్జెక్టుల వారీగానే కాకుండా ఆర్ట్, ఫిజికల్ ఎడ్యుకేషన్, కౌన్సిలర్లు, ఇతర విద్యేతర ఉపాధ్యాయులను నియమిస్తారు. ఒక టీచర్‌కు పీజీ, పిహెచ్‌డీ విద్యార్హత ఉంటే వారిని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో కూడా వినియోగించుకుం టారు. ఒకే పాఠశాల ప్రాంగణం లేదా ఒకే ప్రదేశంలో వేర్వేరు బడులుంటే, వాటిని ఒకటిగా చేసి ఒకే హెచ్‌ఎం ఆధ్వర్యంలో పని చేసేలా చూస్తారు.

**విలీనానికి ముందు చేయబోయే పనులు :**

విలీనానికి ముందు విద్యార్థులకు తగిన ప్రత్యామ్నాయ మార్గాలు చూపుతారు.
దశల వారీగా అన్ని బడుల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రవేశపెడతారు.
బహుళ ఉపాధ్యాయులతో పాఠశాలలు ఉండేలా చర్యలు చేపడతారు.
పాఠశాల విద్య నుంచే వృత్తి విద్యను అనుసంధానం చేస్తారు.

## తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జోరు

-మొదటిపేజీ తరువాయి

కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తల్లి, కుమార్తె మధ్య పోటీ నెలకొంది. రిజర్వేషన్‌లో బీసీ మహిళకు కేటాయించడంతో శివరాత్రి గంగవ్వను బీఆర్ఎస్ బలపరచగా, ఆమె కుమార్తె సుమలతను కాంగ్రెస్ బలపరిచింది. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపులో తల్లి గంగవ్వపై కుమార్తె సుమలత 91 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మొదటి విడతలో 3,834 సర్పంచ్ పదవులకు ఎన్నికలు జరగగా, ఏకగ్రీవాలతో కలుపుకుని 776 మందికి పైగా కాంగ్రెస్ మద్దతుదారులు విజయం సాధించారు. బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు 312 మంది, బీజేపీ బలపరిచిన అభ్యర్థులు 63 మంది, ఇతరులు బలపరిచిన 164 మంది అభ్యర్థులు విజయం సాధించారు. మొదటి విడతలో 3,834 సర్పంచ్ పదవులకు 12,960 మంది అభ్యర్థులు, 27,628 వార్డులకు 65,455 మంది పోటీ పడ్డారు. యాదాద్రి జిల్లా లక్ష్మక్కపల్లిలో సర్పంచ్ అభ్యర్థులకు ఇద్దరికీ సమానంగా ఓట్లు వచ్చాయి. లాటరీ తీయడంతో డ్రాలో బీఆర్ఎస్ మద్దతుదారు ఇండ్ల రాజయ్య విజయం సాధించారు.

## దూకుడు పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండండి. నిత్యం ప్రజలతో నిరంతర సంబంధాలు ఉండాలంటూ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో ఎంపీలకు ప్రధాని మోదీ హితబోధ చేశారు. కాగా, ఎన్డీఏ ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ విందు ఏర్పాటు చేశారు. ప్రధాని అధికారిక నివాసంలో విందు కార్యక్రమం జరగనుంది. విందు ఏర్పాట్లను కేంద్ర మంత్రులు పర్యవేక్షిస్తున్నారు. ఎంపీలను సమన్వయం చేసే బాధ్యతలు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజుకి అప్పగించారు. విందు కార్యక్రమంలో 54 టేబుళ్లు ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్‌కు ఒక కేంద్రమంత్రి కూర్చునే ఏర్పాట్లు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం అనంతరం విందు కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రధాని.. ఎన్డీఏ భాగస్వామి పక్షాల మధ్య మరింత సమన్వయం, ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లడం తదితర అంశాలపై మోదీ మాట్లాడనున్నారు.

## ఇంటర్నేషనల్ స్టార్లు రాబోతున్నారు



-మొదటిపేజీ తరువాయి

సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. దిల్లీలో కలిసిన పలువురు నాయకులను ఈ కార్యక్రమానికి రావాలని పిలిచినట్లు చెప్పారు.

ఏఐసీసీ అగ్రనేతలను సీఎం రేవంత్ రెడ్డి కలిసిన సందర్భంలో ఈనెల 8, 9వ తేదీల్లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ద్వారా వచ్చిన పెట్టుబడులు గురించి చర్చించినట్లు సమాచారం. ఇవే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సరళి, అనుసరిస్తున్న ప్రణాళికల గురించి మాట్లాడినట్లు సమాచారం.

ఇంటర్నేషనల్ స్టార్లు రాబోతున్నారు

ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, సీఎం రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై చర్యలు చేపట్టారు.

మెస్సీ టూర్ వివరాలు : ఈనెల 13వ తేదీ శనివారం రోజున సాయంత్రం 4 గంటలకు లియోనల్? మెస్సీ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. తర్వాత ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మ్యాచ్‌కు హాజరవుతారు. కేవలం ఉప్పల్ స్టేడియంలోనే రాచకొండ కమిషనరేట్‌కు సంబంధించిన పోలీసులు సుమారు 2వేల మందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఫలక్‌నూమా ప్యాలెస్‌లో మెస్సీ బస : భద్రత ఏర్పాట్లలో పోలీసులకు అదనంగా స్టేడియం లోపల వెయ్యి మంది వాలంటీర్లు డ్యూటీలో ఉంటారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలు ఇప్పటికే ఫైనల్? అయ్యాయి. 13వ తేదీ రాత్రి కూడా ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే మెస్సీ బస చేస్తారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్యాలెస్ పరిసరాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రస్తుతం ఫలక్?నూమా ప్యాలెస్?ను తాజ్? హొటల్స్? యాజమాన్యం నిర్వహిస్తోంది.

టికెట్?లు పా ?లు ఉన్నవారికే అనుమతి : ఫలక్?నూమా ప్యాలెస్‌కు రాకపోకలు సాగించే మార్గాలు అక్రమంగా వచ్చేందుకు అవకాశమున్న ప్రాంతాలను పోలీసులను గుర్తిస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌కు టికెట్‌లు, పాస్‌లు ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తారు. పాస్?లు లేనివారిని ఎట్టి పరిస్థితుల్లో అనుమితించలేమని నిర్వాహకులు స్పష్టం చేశారు. స్టేడియం దగ్గర రద్దీకి అవకాశం లేకుండా అభిమానులు సహకరించాలని, అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.

## నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది"



-మొదటిపేజీ తరువాయి

నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు నుంచి కొండా సురేఖకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యిందని తొలుత ప్రచారం జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం కేసులో ఈ పరిణామం చోటు చేసుకుందన్నది ఆ ప్రచార సారాంశం. "గురువారం (డిసెంబర్ 11, 2025) ఈ కేసు విచారణకు రాగా, నిందితురాలి గైర్హాజరును న్యాయమూర్తి తీవ్రంగా పరిగణించారు. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా కోర్టుకు హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే ఆమెను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరచాలని ఆదేశించారు" అని ఆ ప్రచారంలో ఉంది. అయితే దానిని కొండా సురేఖ కాసేపటికి ఖండించారు. "కోర్టు నాకు ఎన్‌బీడబ్ల్యూ జారీ చేయలేదు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 5న కోర్టుకు రావాలని చెప్పింది. నాపై తప్పుడు ప్రచారం జరుగుతోంది" అని అన్నారామె. కేసు వివరాల్లోకి వెళితే.. తనపై కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించాయని కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. ఈ కేసు ప్రస్తుతం విచారణ దశకు చేరుకుంది. గురువారం రోజున విచారణ ప్రారంభం కావాల్సి ఉండగా, నిందితురాలైన కొండా సురేఖ కోర్టుకు రాలేదు. ఆమె గైర్హాజరుకు సంబంధించి న్యాయస్థానానికి ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడం, మినహాయింపు కోరుతూ పిటిషన్ దాఖలు చేయకపోవడాన్ని కోర్టు తప్పుబట్టినట్లు తెలుస్తోంది.

# అల్లూరి జిల్లాలో విద్యా సేవలకు నూతన ఆరంభం

**డీఈఓ రామకృష్ణా రావుకి బీటీఏ స్వాగతం సేవలతో మెప్పించిన బ్రహ్మాజీ రావుకి హృదయపూర్వక వీడ్కోలు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో విద్యా పరిపాలనకు కొత్త ఊపును తీసుకురానున్న జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రామకృష్ణా రావు కి బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) నాయకులు ఘనస్వాగతం తెలియజేశారు. జిల్లా బీటీఏ అధ్యక్షులు వల్ల సలీం మాట్లాడుతూ.... "ఆదివాసీ ప్రాంతాల్లో విద్యా ప్రగతి కోసం రామకృష్ణా రావు నాయకత్వం మరింత తెలిపారు. అదే కార్యక్రమంలో అల్లూరి జిల్లాలో డీఈఓగా పనిచేసి ఇటీవల బాధ్యతల నుండి విరమణ తీసుకున్న బ్రహ్మాజీ రావు సేవలను గుర్తుచేసుకుంటూ బీటీఏ నాయకులు సంతాపంతో పాటు కృతజ్ఞతలు తెలిపారు.





బ్రహ్మాజీ రావు ఆదివాసీ విద్యార్థుల అభ్యున్నతికి నిబద్ధతతో పనిచేసి అనేక పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కీలక పాత్ర పోషించిన విషయం ఈ సందర్భంగా గుర్తుచేశారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు బ్రహ్మాజీ రావు కి విద్యా సేవలకు గౌరవప్రదమైన వీడ్కోలు పలుకుతూ, ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీటీఏ అధ్యక్షులు వల్ల సలీం, నాయకులు మత్యలింగం, కృష్ణారావు, బీమారాజు, నాగేంద్ర, విజయ్ భాస్కర్, రమేష్, లక్ష్మేశ్వరి, దిలీప్, రాంబాబు, సింహాచలం, కోటేశ్వరరావు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా డీఈఓ బ్రహ్మాజీ రావుకు ఘన వీడ్కోలు

**హుకుంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల మధ్య సన్మానం %-% సేవలకు కృతజ్ఞత పుష్పగుచ్ఛం**

**అల్లూరి జిల్లా డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ కంబిడీ సువర్ణ రాజు.**

**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :** జిల్లా విద్యా రంగంలో నిబద్ధతతో సేవలు అందించిన అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి బి. బ్రహ్మాజీ రావు కి హుకుంపేటలో ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. హుకుంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డి సి బి సి.)సెక్రటరీ కంబిడీ సువర్ణ రాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులంతా కలిసి బ్రహ్మాజీ రావు కి పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపాధ్యాయులు, "బ్రహ్మాజీ రావు జిల్లాలోని విద్యా వ్యవస్థను మెరుగుపరచడంలో కీలక భూమిక వహించారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి,



విద్యార్థుల శ్రేయస్సు, ఉపాధ్యాయ సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి మరచిపోలేనిది" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రాంతంలోని ఆదివాసీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఆయన ప్రవేశపెట్టిన పలు కార్యక్రమాలు, పాఠశాలల సందర్శనలు, నాణ్యమైన బోధనపై ఆయన చూపిన పట్టుదల ఈ సందర్భంగా ఉపాధ్యాయులు స్మరించుకున్నారు. సన్మాన కార్యక్రమంలో పాఠశాల బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొని, బ్రహ్మాజీ రావు కి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు దక్కాలని శుభాకాంక్షలు తెలిపారు.

# హుకుంపేట మండలం తీగలవలస పంచాయతీ అమూరు గ్రామంలో పీఎం జన్మన్ మెగా గ్రౌండింగ్ మేళా ఘనంగా జరిగింది

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం తీగలవలస పంచాయతీ అమూరు గ్రామంలో పీఎం జన్మన్ మెగా గ్రౌండింగ్ మేళా (నూతన గృహ నిర్మాణాల ప్రారంభ కార్యక్రమం) బుధవారం ఘనంగా జరిగింది. ప్రజల గృహ స్వప్నాలు నెరవేర్చే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఈ గృహ నిర్మాణ కార్యక్రమానికి గ్రామస్తులు విశేష స్పందన తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హుకుంపేట హౌసింగ్ డీ.ఇ.ఇ రాజు, మండల ఏ.ఇ దేవానందం, తీగలవలస సర్పంచ్ రామారావు, అలాగే పాల్గొని లబ్ధిదారులకు గృహ నిర్మాణం సంబంధించిన మార్గదర్శకాలు అందించారు. అధికారులు మాట్లాడుతూ...,"ప్రతి అర్హులు నాణ్యమైన ఇళ్లను నిర్మించుకునేలా ప్రభుత్వం అన్ని వనరులు సమకూర్చుతోంది. గ్రామస్థులు గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తే ప్రభుత్వం నుంచి మరిన్ని సౌకర్యాలు అందుతాయి" అని తెలిపారు. సర్పంచ్ రామారావు మాట్లాడుతూ, "అమూరు గ్రామంలో గృహాలు నిజమైన



బెనిఫిషియరీలకు చేరేలా పారదర్శకతతో చర్యలు తీసుకుంటున్నాం. గ్రామ అభివృద్ధి దిశగా ప్రతి కార్యక్రమం వేగవంతం కానుంది" అన్నారు. కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులు అధికారులు తీసుకుంటున్న చొరవను అభినందిస్తూ, తమ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తవుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు, మహిళలు, లబ్ధిదారులు, యువత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గిరిజన ప్రతిభ వెలికితీతే లక్ష్యం

**క్రికెట్ టోర్నీ ప్రారంభానికి తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్ళి,సుబ్బారావు ప్రకటితం**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** దసంక్రాంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జూనియర్ కాలేజీ క్రీడా మైదానంలో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ గిరిజన క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు వేదికవుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు తెలిపారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొట్ట గుళ్ళి.సుబ్బారావు మాట్లాడుతూ "గిరిజన ప్రాంతాల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ముఖ్యోద్దేశ్యం. మట్టిలో మాణిక్యాల్లాంటి గిరిజన యువతకు అవకాశాలు కల్పిస్తే, వారు రాష్ట్రానికి దేశానికే పేరు తీసుకురాగలరు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మరింత వివరిసూ ఎన్సీసీ సభ్యులతో కలిసి గిరిజన యువతలో క్రీడాభిలాష పెంచేందుకు ఈ టోర్నీ నిర్వహిస్తున్నాము. క్రికెట్ జట్టులో 11 మందిలో 6 మంది తప్పనిసరిగా గిరిజనులే ఉండాలని నిబంధన ఏర్పాటు చేశాం. మొదటి బహుమతి ?1,00,000 రెండో బహుమతి ?50,000 ప్రకటించాం. టోర్నమెంట్ నిర్వహణకు సహకరించిన వర్తక సంఘం, సర్పంచ్ ఉషారాణికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మైదానం పాడవకుండా ఐరన్ ఫెన్సింగ్, ఎల్ఈడి లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. సామాజిక, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో సుబ్బారావు ఎల్లప్పుడూ



ముందుంటారని, ఆయనలోని సేవాభావం యువతకు ఆదర్శంగా మారిందని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాకూరు మహేష్, నానాజీ, రామారావు, కొత్తపల్లి సింహాచలం, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**– గాలింకి రాము**

**సామాన్యుడి అస్త్రం నిడదవోలు :** అట్లపాడు గ్రామంలో ఈర్లగడ్డ వెంకటేశులు, ఒంటరిగా తన జీవనం గడుపుతూ అనారోగ్య కారణంగా ఈరోజు రాజమండ్రి ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందారు. ఈ విషయాన్ని అట్లపాడు గ్రామ పెద్దలు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గాలింకి రాముకు తెలియజేశారు. మృతదేహానికి కుటుంబ సభ్యులు స్నేహితులు ఎవరూ లేకపోవడంతో వెంటనే స్పందించిన రాము సహచరులతో రాజమండ్రి చేరుకుని, వెంకటేశులు మృతదేహానికి సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు.



## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం జనగామ** కీర్తిశేషులు నెల్లుట్ల నరసింహారావు జ్ఞాపకాలతో మానవత్వంతో జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ జనగామ జిల్లా ఆస్పత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి స్మరించుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ నెల్లుట్ల నరసింహారావు జ్ఞాపకార్థం జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ టీం జనగామ జిల్లాకు సుపరిచితులు దేశం కోసం బిజెపి పార్టీ కోసం ఎంతో మంది యువతను సన్మార్గంలో ఉంచి సౌమ్యునిగా పేరు ప్రఖ్యాతులు గావించిన నెల్లుట్ల నరసింహారావు మాకు ఎంతో ఆదర్శమని వారి అడుగుజాడల్లో వారి కుమారుడు నేలుట్ల ప్రీతం కూడా సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు చేస్తూ జనగామ కేంద్రంగా ఆదర్శంగా నిలుస్తున్నారని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతున్నారని తండ్రికి తగ్గ తనయుడుగా ఎంతో మంది కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ మానవత్వాన్ని చాటుకుంటున్నారని కొనియాడారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, తుంగ సతీష్, బింగి నరసింహులు, ఎండి యాకూబ్ , గునిగంటి నర్సింగరావు పల్లె హరీష్ , కొయ్యడ నాని విశ్వ,ఎండి అప్రోచ్ ,గోల్కొండ శ్రీను, ఉల్లెంగుల మని, తదితరులు పాల్గొన్నారు



## హుకుంపేటలో ప్రజాస్వచ్ఛతకు కొత్త అడుగు

**గ్రామ సచివాలయం పక్కనే ఆధునిక పబ్లిక్ టాయిలెట్ నిర్మాణానికి శ్రీకారం**

**సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ పరిశీలన రూ. 3 లక్షల వ్యయంతో పనులు ప్రారంభం**

**సామాన్యుడి అస్త్రం హుకుంపేట :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం లో గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతను బలోపేతం చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రూరల్ డెవలప్మెంట్ నిధులతో హుకుంపేట పంచాయతీలో ప్రారంభించిన పబ్లిక్ టాయిలెట్ నిర్మాణ పనులను సర్పంచ్ సమిడ వెంకట పూర్ణిమ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గ్రామ సచివాలయం పక్కనే ఆధునిక సౌకర్యాలతో కూడిన పబ్లిక్ టాయిలెట్‌ను రూ. 3 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నాం. గ్రామ ఆరోగ్యం, ప్రజల శ్రేయస్సు మా మొదటి లక్ష్యం" అని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ సదుపాయం తమకు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా సచివాలయానికి దినసరి వచ్చే మహిళలు, వృద్ధులు, విద్యార్థులు వంటి వర్గాలకు ఈ సౌకర్యం అనివార్యమని తెలిపారు. గ్రామ పరిశుభ్రతను మెరుగుపరచడమే కాక ఆరోగ్య రక్షణకు కూడా ఈ నిర్మాణం ఒక ప్రధాన అడుగు అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణిమ, హుకుంపేట వైస్సార్సీపీ మండల్ అధ్యక్షులు అనిల్, సచివాలయం సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనోజ్, డిజిటల్ అసిస్టెంట్ బాలమురళి కృష్ణ, హార్టికల్చర్ అసిస్టెంట్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## యువ నాయకుడికే పట్టం

**వినోబా నగర్ ఏకగ్రీవ సర్పంచ్ గంగావత్ నవీన్ నాయక్**

**సామాన్యుడు అస్త్రం ఖమ్మం :** జూలూరుపాడు మండల పరిధిలోని వినోభా నగర్ గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ టిడిపి, సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గంగావత్ నవీన్ నాయక్ ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నవీన్ నాయక్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి, అహర్నిశలు కష్టపడతామని ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలను నిస్వార్థంగా అందిస్తామని ,ఆశతో రాజకీయాల్లోకి రాలేదు అని ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చామని తెలియజేశారు. నిస్వార్థ రాజకీయాలకి మారుపేరుగా పనిచేస్తామని ప్రకటించడం జరిగింది.అనేక అభివృద్ధి కార్యక్రమాల్ని చేపట్టడం జరిగిందని రైతులు ఇబ్బందులు పడుతున్న రహదారి నిర్మాణాలు కూడా చేపట్టారని కాబట్టి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న తెలియజేశారు. గ్రామపంచాయతీకి అభివృద్ధి ధ్యేయం గా పనిచేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటానని, అధికారికంగా బాధ్యతలు చేపట్టగానే గ్రామ పంచాయతీకి వీధిలైట్లు, డ్రైనేజీలు, నీళ్లు, హెల్త్ క్యాంపు లాంటి సౌకర్యాలను, అందుబాటులో తీసుకొస్తానని హామీ ఇవ్వడం జరిగింది.




## అరకు నియోజకవర్గంలో గృహ నిర్మాణ వేగవంతం

**హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్‌తో అరకు ఎమ్మెల్యే సమీక్ష**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి** బీ అరకు ఎ అరకు వ్యాలీ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ బాబు నాయక్‌ను అరకు ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎం.ఏ.వై) అమలు పురోగతిపై ఈ భేటీలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా అరకు ఎమ్మెల్యే రేగం,మత్యలింగం,మాట్లాడుతూ, నియోజకవర్గంలో మంజూరైన గృహాల వివరాలు, ఇళ్లులేని కుటుంబాల ఖచ్చితమైన సంఖ్యపై అధికారుల నుండి నివేదికలు సేకరించారు. ఇంకా ఎన్ని ఇళ్లు అవసరమవుతాయో సమీక్షించి, అర్హత ఉన్న ప్రతి కుటుంబాన్ని గుర్తించి దరఖాస్తు చేయించే బాధ్యతను హౌసింగ్ శాఖ తీసుకోవాలని సూచించారు. పీఎం.ఏ.వై పథకం ద్వారా మరింత మంది లబ్ధిదారులకు చేరుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ, అరకు నియోజకవర్గానికి ఇప్పటివరకు 33,000 గృహాలు మంజూరయ్యాయని వివరించారు. మిగిలిన అర్హులందరికీ గృహాలు అందేలా శాఖ మరింత చురుకుదనం ప్రదర్శిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ డివిజనల్ ఇంజనీర్ రాజబాబు పాల్గొన్నారు.




## సంపాదకీయం

# ఉపాధి ఉసురు తీస్తున్న ఎన్డిఏ

స్వాతంత్ర్యానంతరం గ్రామీణ పేదల కోసం వచ్చిన అతి కొద్ది చట్టాల్లో ఉపాధి హామీ చట్టం ఒకటి. ఈ చట్టం బాగా అమలు జరిగిన చోట పేదల వలసలు తగ్గాయి. కొనుగోలు శక్తి పెరిగింది. భూస్వామ్య వర్గాలతో పేదలకు బేరమాడే శక్తి వచ్చింది. వెరసి భారత ఆర్థిక వ్యవస్థ కుదేలు కాకుండా కొంత నిలబె ట్టగలిగింది. ఈ చట్టం యొక్క ప్రాధాన్యతను భారతదేశంలో అనేకమంది ఆర్థికవేత్తలు, మేధావులు కొనియాడారు. ప్రపంచ బ్యాంకు సైతం ప్రశంసించిందంటే ఈ చట్టం యొక్క ప్రాధాన్యత విదితమవుతుంది. గ్రామీణ పేదలకు పని లేని సమయంలో పని చూపించి పస్తుల నుంచి కాపాడడానికి ఉపాధి హామీ చట్టం దోహదపడింది. మన రాష్ట్రంలో లక్షలాది ఎకరాల సన్న, చిన్న కారు రైతుల భూములు అబివృద్ధి కావడానికి ఉపకరించింది. చదువుకున్న లక్షలాదిమంది యువతీ యువకులకు కొంత ఉపాధి చూపించగలిగింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన పాలకులే పీక నొక్కడానికి పూనుకున్నారు. 2005లో చట్టం రూపుదిద్దుకున్నప్పుడు పేదలకు ఉపయోగ పడే అనేక అంశాలను చేర్చారు. గ్రామీణ ప్రాంతంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన ఎవరైనా ఈ జాబు కార్డు పొందవచ్చు. కార్డు పొందిన ప్రతి కుటుంబం ఏడాదికి వంద రోజులు పని చేయవచ్చు. చేసిన పనికి వారం వారం వేతనాలు చెల్లించాలి. పనిచేసే చోట మంచినీళ్లు, నీడ, 5 మంది పిల్లలు ఉంటే %-% ఒక ఆయాను ఏర్పాటు చేయాలి. ఆ నియామకంలో ఒంటరి మహిళలకు, వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించింది. గ్రామీణ ఉపాధి నిధులను 90% వ్యవసాయ కార్మికులకు, 10 శాతం మాత్రమే మెటీరియల్ వర్క్‌కు కేటాయించాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో యంత్రాలను ఉపయోగించరాదు. కాంట్రాక్ట్ విధానం నిషేధం ఈ చట్టాన్ని గడిచిన పదేళ్లుగా ఎన్డీఏ ప్రభుత్వం నీరుగారుస్తూ వచ్చింది. బడ్జెట్లో కేటాయింపులు తగ్గింపు మొదలు అనేక మార్పులు చేర్పులు చేసింది. 10 శాతం ఉన్న మెటీరియల్ కాంపోనెంటును 40 శాతానికి పెంచింది. యంత్రాలు ఉపయోగించరాదన్న రాజీ లేని సూత్రాన్ని ఎత్తేసి యంత్రాలను ప్రవేశపెట్టింది. సిమెంటు రోడ్లు, పక్కా భవనాలు పేరుతో కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు దోచుకోవడానికి అవకాశం కల్పించింది. ఈ పనిలో రోజువారీ వేతనం కాకుండా క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) ఎంత పని చేస్తే అంత వేతనం వచ్చేది. ఎండాకాలంలో నేల గట్టిగా ఉండడం వల్ల 20 నుంచి 40% అదనంగా సమ్మర్ అలవెన్స్ కల్పించి కూలీలకు వేతనాలు గిట్టుబాటు అయ్యేవి. పీస్ రేటు వల్ల కూలీలు తెల్లవారకముందే ఉపాధి హామీ పనులకు వెళ్లి చేయగలిగినంత చేసి ఇంటికొచ్చిన తర్వాత తమ సొంత పొలంలోనూ లేదా తమ జీవనం కోసం ఇతర పనికి వెళ్లి పొట్ట పోసుకునేవాళ్లు. తద్వారా రెండు రకాల ఉపయోగం జరిగేది. గత మూడేళ్ళుగా మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో భారీగా నిధులు తగ్గించింది. రూ.194 వేతనాలు ఉన్నప్పుడు కేంద్ర బడ్జెట్లో రూ.80 వేల కోట్ల నుండి లక్ష పది వేల కోట్లు కేటాయించింది. ఆనాడు సుమారుగా ఐదున్నర కోట్ల కుటుంబాలు దేశవ్యాప్తంగా పనిచేశాయి. నేడు రోజు వేతనం మన రాష్ట్రంలో 217 రూపాయలు. ఈ లెక్కన కేంద్ర బడ్జెట్లో సుమారు రెండు లక్షల కోట్లు కేటాయించాలి. కానీ ఈ ఏడాది మరింత తగ్గించి రూ.81 వేల కోట్లకు కుదించారు. ఈ కారణంగా మన రాష్ట్రంలోనే 17 లక్షల కుటుంబాలు సుమారు 3 కోట్ల పనిదినాలను కోల్పోయాయి. గతంలో 100 రోజులు చేసిన కుటుంబాలు 15 శాతం ఉంటే నేడు 4 శాతానికి మించి లేవు. అవినీతి జరుగుతుందనే నెపంతో మన రాష్ట్రంలో 82 లక్షల జాబుకార్డులు ఉంటే గ్రామంలో నివాసం లేరని నెపంతో వలసబోయిన కూలీల కార్డులను, ఏడాదికి పది రోజులు మించి పనిచేయని కూలీల కార్డులను, ఇంకా రాజకీయ కారణాలతోనూ తొలగించింది. సుమారు 40 లక్షల మంది కార్మికులకు పని ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్డులను రద్దు చేశాయి. దీనివల్ల ఆయా పేద కుటుంబాలు రూ.630 కోట్లను నష్టపోయాయి. ప్రస్తుతం ఉపాధిలో అవినీతి జరుగుతుందనే పేరుతో సుమారు 17 లక్షల 50 వేల కార్డులను తొలగించింది. 2024కు ముందు మన రాష్ట్రంలో 82 లక్షల పైచిలుకు జాబు కార్డులు ఉంటే నేడు 65 లక్షల జాబు కార్డులు ఉన్నాయి. ఇందులో పని కల్పించిన కుటుంబాలు 54 లక్షలు మాత్రమే. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్లో 81 వేల కోట్లు కేటాయిస్తే, రూ.20 వేల కోట్లు పాత బకాయిలకు పోగా, మిగిలింది రూ.61 వేల కోట్లు. ఇందులో కూడా రూ.24 వేల కోట్లు మెటీరియల్‌కు పోగా, కూలీలకు మిగిలింది కేవలం 37 వేల కోట్లు. ఈ డబ్బుతో దేశమంతా 4.50 కోట్ల కుటుంబాలకు పని చూపాలి. అంటే కుటుంబానికి 10 రోజులు కూడా పని రాదన్నమాట. కాగా, మన రాష్ట్రంలోనే సుమారు రూ.434 కోట్ల వేతన బకాయిలు ఉన్నాయి. పొమ్మనకుండా పొగ పెట్టినట్టు వ్యవసాయ కార్మికులే ఈ పని మాకొద్దు అనేలా కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త విధానాలు తీసుకొచ్చి ఉపాధి హామీ చట్టానికి ఎసరు పెట్టటానికి పూనుకున్నది. ఉపాధి హామీలో కొత్త విధానాలు తీసుకురావడానికి దేశంలో మూడు జిల్లాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. అందులో మన రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం జిల్లా ఉంది. రెండు పూటలా పనిచేయాలని, ప్రతి నాలుగు గంటలకు ఒకసారి హాజరు వేయాలని, పనిచేసే చోట ఫేస్ యాప్ ద్వారా హాజరు తీసుకోవాలని, ఆధార్ కార్డు ద్వారా బ్యాంకుకు ఈ కేవైసీ లింకు చేసి తద్వారా వేతనాలు చెల్లించాలని కొత్త నిబంధనలు రూపొందించారు. ఉపాధి హామీలో ఇచ్చేది రోజు వేతనం కాదుబీ క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం (పీస్ రేటు) పని చూపిస్తారు. కాబట్టి పేదలు ఉదయాన్నే పనికి వెళ్లి 11, 12 గంటలకల్లా తమ పని ముగించు కొని ఇంటికి వచ్చి ముద్ద తిని, పశువుల పోషణ వంటి ఇతరత్రా చిన్న చిన్న పనులకు సమయం కేటాయించుకునేవారు. నేడు రెండు పూటలా పని అంటే ఉదయం 6 గంటలకు వెళ్లి 11 గంటలకు తిరిగి రావాలి. మరి 3 గంటలకు వెళ్లి సాయంత్రం 5 గంటలు దాకా పనిచేయాలి. ఉపాధి పనికి వెళ్లాలంటే రెండు నుండి ఐదు కిలోమీటర్లు దూరం వెళ్లాలి. రెండు పూటలు పని చేయాలంటే రోజుకు 10 నుండి 20 కిలోమీటర్లు నడిచి వెళ్లాలి. లేదా ఉదయం ఆరు గంటల నుండి సాయం త్రం ఐదు గంటల దాకా పని ప్రదేశంలోని ఎర్రటి ఎండలో ఉండాలి. ఇంకో పని చేసుకోవడానికి అవకాశం లేదు. పోనీ రెండు పూటలు పనిచేసినా గిట్టుబాటు వేతనం వస్తుందా అంటే అదీ లేదు. రోజుకు రెండుసార్లు ఫేస్ యాప్ ద్వారా హాజరు వేయాలంటే- నెట్ సౌకర్యం అందుబాట్లో ఉండాలి. మారుమూల ప్రాంతాల్లో అదెలా సాధ్యం? పనిలోకి వెళ్లినా నెట్‌వర్క్ అందక ఆ రోజు ఆబ్సెంట్ పడుతుంది. కేవైసీ ద్వారా బ్యాంకుకు అనుసంధానం చేయటం కూడా సమస్యే. ఇవన్నీ ఉపాధి చట్టాన్ని నీరు కార్చడంలో భాగమేనని పరిశీలకులు భావిస్తున్నారు. పేదలే ఈ పని మనకు వద్దు అనేలా కొత్త కొత్త నిబంధనలు విధించి చట్టాన్ని రద్దు చేయాలని ఎన్డీఏ ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ వెబ్సైట్లో చట్టానికి బదులుగా స్కీమ్ అని పేరు మార్చింది. దీనినిబట్టే ఎన్డీఏ ఉపాధి హామీ చట్టం ఉసురు తీయడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని పోరాడి నిలబెట్టుకోవాల్సిన ఆవశ్యకత ప్రజలపై ఉంది.

# తెలుగు భాషకు చార్లెస్ బ్రౌన్ సేవ



పరదేశీయుడైనా, ఆంగ్ల భాష మాతృభాష అయినా, బహు భాషవేత్త అయి ఉండీ, ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా భారత దేశానికి వచ్చి, విధి నిర్వహణ కోసం తెలుగు భాష నేర్చుకుని, నాటికి కరడుగట్టి, మినుకు మినుకుమంటూ, ఆరిపోవడానికి సిద్ధంగా ఉన్న తెలుగు భాష ఉద్ధరణకు బ్రౌన్ తీసుకున్న చొరవ ప్రశంసనీయం. ఆంగ్లేయులు పురాణాలను ప్రచురించడం, వ్యాఖ్యానాలు రాయించడం, తెలుగు నేర్చకోవడం కోసం వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాయడం, ప్రచురించడం, సహస్రాధిక వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించడం, పాఠశాలలు స్థాపించి, ఉచిత విద్య నేర్చుకునే అవకాశం కల్పించడం, ప్రాచీన గ్రంథాలను అర్థం చేసుకోవడానికి ఏకంగా నిఘంటువుని అందించడం ద్వారా తెలుగు భాషా, సాహిత్య వికాసానికి బ్రౌన్ అందించిన సేవ అమోఘం, అపూర్వం, అస మానం అనితర సాధ్యం. చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (నవంబర్ 10, 1798 – డిసెంబర్ 12, 1884) తెలుగు సాహిత్యమునకు విశేష సేవ చేసిన ఆంగ్లేయుడు. తొలి తెలుగు శబ్దకోశమును ఆయనే పరిష్కరించి ప్రచురించాడు. బ్రౌన్ డిక్షనరీని ఇప్పటికి తెలుగులో ప్రామాణికంగా ఉపయోగిస్తారు. సి. పి. బ్రౌన్ 1798 నవంబర్ 10న కలకత్తాలో జన్మించాడు. ఈయన తండ్రి డేవిడ్ బ్రౌన్ పేరొందిన క్రైస్తవ విద్వాంసుడు. తండ్రి మరణించిన తరువాత బ్రౌను కుటుంబం ఇంగ్లండు వెళ్ళిపోయింది. తండ్రి ఇచ్చిన స్ఫూర్తితో సీపీ బ్రౌన్ గ్రీక్, లాటిన్, పారశీ, సంస్కృత భాషల్లో ఆరితేరాడు, బ్రౌను అక్కడే హిందూస్థానీ భాష నేర్చుకున్నాడు. తరువాత 1817 ఆగష్టు 4 న మద్రాసులో ఈస్ట్ ఇండియా కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా మద్రాసులో కోదండరామ పంతులు వద్ద తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించాడు. 1820 ఆగస్టులో కడపలో డిప్యూటీ కలెక్టరుగా చేరాడు. ఉద్యోగరీత్యా అనేక ప్రాంతాల్లో పని చేసినపుడు తెలుగులో మాట్లాడడం తప్పనిసరి అయింది. అయితే తెలుగు నేర్చుకోడానికి సులభమైన, శాస్త్రీయమైన విధానం లేక పోవడం వలన, పండితులు తమ తమ స్వంత పద్ధతులలో బోధిస్తూ ఉండేవారు. తెలుగేతరులకు ఈ విధంగా తెలుగు నేర్చుకోవడం ఇబ్బందిగా ఉండేది. భాష నేర్చుకోవడం లోని ఇబ్బంది, బ్రౌనును తెలుగు భాషా పరిశోధనకై పురికొల్పింది. ప్రాచీన తెలుగు కావ్యాలను వెలికితీసి, ప్రజలందరికీ అర్థమయ్యేలా పరిష్కరించి, ప్రచురించడం, భాషకు ఓ వ్యాకరణం, ఓ నిఘంటువు, ఏర్పడడానికి దారితీసింది. మచిలీపట్నం, గుంటూరు, చిత్తూరు, తిరునెల్వేలి మొదలైన చోట్ల పనిచేసి, 1826లో మళ్ళీ కడపకు తిరిగి వచ్చి అక్కడే స్థిర నివాస మేర్పరచు కొన్నాడు. కడపలోను, మచిలీపట్నంలోను కూడా పాఠశాలలు పెట్టి ఉచితంగా చదువు చెప్పించాడు. విద్యార్థులకు ఉచితంగా భోజన వసతి కూడా కల్పించాడు. 1834లో ఉద్యోగం నుండి తొలగించడంతో ఇంగ్లండు వెళ్ళిపోయి, తిరిగి 1837లో కంపెనీలో పర్షియను అనువాదకుడిగా భారత దేశానికి వచ్చాడు. 1827 నాటికే, బ్రౌన్ 'ఆంధ్ర గీర్వాణ ఛందము' అనే పుస్తకం రాసినప్పటికీ, ఆయనకి మంచి గుర్తింపు తెచ్చిన పుస్తకం 1829 నాటి 'వేమన శతకం'. అప్పటికి బ్రౌన్ అయిదేళ్లుగా వేమన సాహిత్యాన్ని అధ్యయనం చేస్తూ ఉన్నారు. ఇందులో దాదాపు 700 పద్యాలకు ఆంగ్లాను వాదాలతో పాటు విస్తృతమయిన పదకోశం కూడా సమకూర్చారు. మరో పదేళ్ల తర్వాత, 1164 పద్యాల వరకు విస్తరింపచేసి, తిరిగి 'వేమన శతకం' అచ్చువేశాడు. పదవీ విరమణ తరువాత 1854లో లండన్‌లో స్థిరపడి, 1865లో లండన్ యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసరుగా నియమితుడైనాడు.బ్రౌన్ కొలువులో తొలి తెలుగు కథకుడు తాతాచారి అనే పేరుతో ప్రాచుర్యం పొందిన నేలటూరు వేంకటాచలం. తాతాచారి చెప్పిన కథలను విన్న సి. పి. బ్రౌన్ అందులోంచి 24 కథలను, దానితోపాటు శ్రీకృష్ణమాచారి చెప్పిన రెండు కథలను కలిపి 1855లో పుస్తకంగా ముద్రించారు. 1916లో 'తాతాచారి కథలు ' గిడుగు వేంకట అప్పారావు సంపాదకత్వంలో ద్వితీయ ముద్రణ పొందాయి. 1951లో వావిళ్ల వారి తృతీయ ముద్రణ, 1974లో బంగోరె సంపాదకుడిగా చతుర్థ ముద్రణ పొందాయి. 1848లో చెన్నపట్నం వెళ్లి బ్రౌను కొలువులో ఏడేళ్లు పల్నాటి వీర చరితం, వసు చరిత్ర మొదలైన గ్రంథాల పరిష్కార కృషిలో ఆయనకు సాయపడ్డారు. తాతాచార్యులు కావ్య తర్క వ్యాకరణముల యందు ప్రవీణత గలవాడు. తాతాచారి కథలు నీతి బోధకాలే కాక, ఆనాటి సామాజిక స్థితికి దర్పణంగాను ఉన్నాయి. అందులోని శైలి శుద్ధ వ్యావహారికం అయిన కారణంగా పండిత శైలికి దూరంగా ఉందనే బ్రౌన్ ప్రశంసకు యోగ్యమైంది. బ్రౌన్ వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించాడు. 1829లో 693 పద్యాలు, 1839లో 1164 పద్యాలు ప్రచురించాడు. 1841లో "నలచరిత్ర"ను ప్రచురించాడు."ఆంధ్ర మహాభారతము", "శ్రీమద్భాగవతము"లను ప్రచురించాడు. తెలుగు నేర్చుకునే ఆంగ్లేయుల కొరకు వాచకాలు, వ్యాకరణ గ్రంథాలు రాసాడు. 1840లో వ్యాకరణాన్ని ప్రచురించాడు. లండన్‌లోని "ఇండియాహౌస్ లైబ్రరీ"లో పడి ఉన్న 2106 దక్షిణభారత భాషల గ్రంథాలను మద్రాసు తెప్పించాడు. "హరిశ్చంద్రుని కష్టాలు" గౌరన మంత్రిచే వ్యాఖ్యానం వ్రాయించి 1842లో ప్రచురించాడు. 1844లో "వసుచరిత్ర"', 1851లో "మనుచరిత్ర" ప్రచురించాడు. జూలూరి అప్పయ్య శాస్త్రి చేత వీటికి వ్యాఖ్యానాలు రాయించాడు. 1852లో "పలనాటి వీరచరిత్ర" ప్రచురించాడు. పందొమ్మిదో శతాబ్ది తొలి చివర్లో తాను తెలుగు సాహిత్యంలో కృషి మొదలుపెట్టే నాటికి నెలకొని వుండిన స్థితిగతులను గురించి బ్రౌన్ స్ఫుటమయిన మాటల్లో అభివర్ణించాడు. 'అప్పటికి తెలుగు సాహిత్యం కొనప్రాణంతో కొట్టుకులా డుతోంది. 1825 నాటికి ప్రమిదలో దీపం కొడిగట్టి పోతోంది. తెలుగు సాహిత్యం దాదాపు అంతరించి పోతూ ఉండడం నా కళ్లబడింది. నేను 30 ఏళ్లు కృషి చేసి, దాన్ని పునఃప్రతిష్ట చేశాన'న్నాడు బ్రౌన్. తెలుగు భాషాభివృద్ధికి ఇతోధిక సేవలు అందించి, మరచిపోలేని కృషి సల్పిన బ్రౌన్ 1884 డిసెంబర్ 12 న తన స్వగృహము 22 కిల్డారే గార్డెన్స్, వెస్ట్‌బార్న్ గ్రోవ్, లండన్లో అవివాహితుని గానే బ్రౌన్ మరణించాడు. ఆయనను కెన్సెల్ గ్రీన్ శ్మశానంలో సమాధి చేశారు.

# ప్రజారోగ్య భద్రతే ప్రపంచ శాంతి మూలం



పౌర సమాజ శ్రేయస్సు, స్థిర జీవనం, ఉత్పాదకత, సంపాదనకు ఒక గౌరవప్రదమైన జీవనోపాధి లాంటి అంశాలపై వ్యక్తిగత, కుటుంబ ఆరోగ్యాలు ఆధారపడి ఉన్నాయి. ఐరాస గుర్తించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 సాధనకు ఆరోగ్యకర ప్రపంచ జనాభా అత్యవసరం. గత రెండు దశాబ్దాలుగా కుటుంబాల వైద్య ఆరోగ్య ఖర్చులు విపరీతంగా పెరగడం గమనిస్తున్నాం. ప్రపంచ జనాభాలో 2 బిలియన్ల ప్రజలు వైద్య ఖర్చులతో నలిగి పోతున్నారని, అనారోగ్య కారణాలతో 1.3 బిలియన్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోయి నిరు పేదలుగా మారి పోతున్నారని గణాంకాలు వివరిస్తున్నాయి. ముఖ్యంగా తల్లులు, పిల్లల ఆరోగ్య సమస్యలు కుటుంబాల ఆర్థిక స్థితిని దిగజార్చడం, రోగ నిర్ధారణతో పాటు వైద్య ఖర్చులు భరించలేక కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సహితం కోల్పోవడం కనిపిస్తున్నది. నేడు ఉచిత పథకాలకు బదులుగా ఉచిత విద్య, వైద్యం కల్పించాలని పౌరులు ప్రభుత్వాలను కోరుకుంటున్నారు. అలాంటి వసతులు కల్పించిన ప్రభుత్వాలు ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నాయి. వైద్య ఆరోగ్య అభద్రత కారణంగా ప్రపంచ మానవాళి ఆర్థిక స్థితిగతులు తీవ్రంగా ప్రభావితం కావడాన్ని గమనించిన ఐరాసతో కూడిన అంతర్జాతీయ సమాజం ఈ ప్రధాన విషయం పట్ల అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 12 డిసెంబర్ రోజున "సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం (యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే)" పాటించుట 2006 నుంచి ఆనవాయితీగా మారింది. సార్వత్రిక ఆరోగ్య భద్రత దినం-2025 ఇతివృత్తంగా "భరించలేని వైద్య ఖర్చులతో పెరుగుతున్న అనారోగ్య విసుగు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం కొనసాగుతున్నది. సార్వత్రిక ఆరోగ్య భద్రతలో భాగంగా నాణ్యమైన అత్యవసర వైద్య సదుపాయాల కల్పన, దీర్ఘకాలిక ఆరోగ్య భద్రత కల్పన, ఔషధాల అందుబాటు, సకాలంలో టీకాలను వేయించడం లాంటి సదుపాయాలను ప్రపంచ జనాభా ముంగిట ఉచితంగా నిలపాలి. పేదరికం, పోషకాహార లోపాలతో ఆరోగ్య సమస్యలు నేరుగా సంబంధాలను కలిగి ఉంటాయని, ఈ ప్రాథమిక సమస్యలకు సమాధానాలను వెతకడం మన కనీస ధర్మమని ప్రభుత్వాలు తెలుసుకోవాలి. సార్వత్రిక ఆరోగ్య అభద్రతకు కారణాలుగా అరకొర వైద్య సిబ్బంది, వైద్య వసతుల లేమి, వైద్య ఆరోగ్య శాఖల్లో నిధుల కొరత, విపరీతంగా పెరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ పని తీరు నిరాశాజనకంగా ఉండడం, ప్రైవేట్ ఆసుపత్రుల అనైతిక పోకడలు లాంటివి పేర్కొనబడ్డాయి. 2015లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వివరాల ప్రకారం 38 శాతం ప్రపంచ జనాభాకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలతో పాటు సురక్షిత నీటి వనరులు అందుబాటులో లేవని, 35 శాతం జనాభా తమ చేతులను శుభ్రంగా కడుక్కోవడానికి అవసరమైన సబ్బు లాంటి పదార్థాలు లేవని తెలుస్తున్నది. ఇలాంటి దయనీయ దుస్థితిలో అంటు వ్యాధులు కమ్ముకోవడం, అనారోగ్యాలు ముసురుకోవడం జరుగుతుంది. నేటి అభాగ్య పేదరిక ప్రపంచ జనాభాకు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. సార్వత్రిక ఆరోగ్య భద్రత కల్పనకు ప్రభుత్వాలు రోగ నిర్ధారణ కేంద్రాలు, వైద్య ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పి నిరు పేదల వైద్య ఖర్చులను తగ్గించడంతో ద్వారా పేదరికం కూడా తగ్గిపోవడం, ఆర్థికంగా బలోపేతం కావడం, కుటుంబంలో సంతోషాల జల్లులు కురవడం, మొత్తంగా ప్రపంచ శాంతి నెలకొనడం ఫలిస్తుంది. అందరికీ సమానంగా వైద్య ఆరోగ్య వసతులు కల్పించిన సమాజంలో సార్వత్రిక ఆరోగ్య భద్రత సుసంపన్నం అవుతుంది. వ్యక్తిగత, కుటుంబ వైద్య ఆరోగ్య ఖర్చులను తగ్గించినా సమాజంలో పేదరిక నిర్మూలన వేగం పుంజుకుంటుంది. ప్రపంచవ్యాప్తంగా నలు మూలల వైద్య సదుపాయాలు, అవసరమైన వైద్య సిబ్బంది నియామకాలు, ఔషధాల అందుబాటు, చవకైన ఆరోగ్య భీమా అవకాశాలు లాంటి సకారాత్మక చర్యలు తీసుకున్న సమాజంలో ప్రజారోగ్య భద్రత వర్ధిల్లుతుందని గమనించాలి. ఆరోగ్యకర కుటుంబాల నెలవుగా ప్రపంచం మారాలి. ఆసుపత్రులు అందుబాటులో ఉండాలి. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉండడానికి ప్రతి ఒక్కరు కనీస పరిశుభ్రతను పాటించాలి.

# డివిజన్ లో మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేయండి

– జోనల్ కమిషనర్ ను కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**అస్త్రం, శేరిలింగంపల్లి :** గచ్చిబౌలి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి రవికుమార్ యాదవ్ తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంజీరా డైమండ్ హైట్స్, ఎన్టీఆర్ నగర్, కేశవ నగర్, నేతాజీ నగర్, నల్లగండ్ల హూడా కాలనీ ప్రాంతాల్లో తీవ్రంగా దెబ్బతిన్న సీసీ రోడ్డుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. స్థానికులకు సౌకర్యం కల్పించేందుకు కొత్త సీసీ రోడ్లను తక్షణమే నిర్మించాల్సిన అవసరం ఉందని సూచించారు. అదేవిధంగా ఇందిరా నగర్ బంజారా స్మశానవాటికలో సీసీ రోడ్డు, బర్నింగ్ పాయింట్, లైటింగ్ ఏర్పాటు, మెయిన్ గేట్ నిర్మాణం, బోర్‌వెల్ రిపేర్ వంటి పనులు అత్యవసరమని పేర్కొన్నారు. వీటిని వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పరిధిలో స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఓపెన్ జిమ్, లైట్ల ఏర్పాటు, బఫెలో లేక్ బ్యూటిఫికేషన్ వంటి పౌరహిత్యాభివృద్ధి పనుల కోసం జిహెచ్ఎంసి, సిఎస్ఆర్ నిధులు కేటాయించాల్సిందిగా జోనల్ కమిషనర్ ని కోరారు. ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే అంచనాలు చేయించి నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రశాంతిని కలిసి, డివిజన్‌లో ఉన్న సమస్యలు, కొనసాగుతున్న పనుల పురోగతి పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయాలని డీసీని కోరారు. ఈ



కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ బిజెపి నాయకులు ఎల్లేష్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు హనుమంతు నాయక్, హెచ్ సి యు స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ శివ పాలేపు, వైస్ ప్రెసిడెంట్ దేవేంద్ర, జనరల్ సెక్రటరీ శృతి, కల్చరల్ సెక్రటరీ వీనస్, ఇందిరా నగర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి నాయక్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రైతు పిల్లల భవిష్యత్తు కోసం 'మేక్ దెమ్ షైన్'

౦ బేయర్ నూతన చొరవ

**అస్త్రం, హైదరాబాద్:** గ్రామీణ పిల్లల సాధికారత, రైతు సముదాయాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని జీవవిజ్ఞాన సంస్థ బేయర్ కొత్త సామాజిక కార్యక్రమం 'నాటివో మేక్ దెమ్ షైన్' ప్రారంభించింది. రైతు కుటుంబాల్లోని పిల్లలకు మరిన్ని అభ్యాస అవకాశాలు అందించేందుకు ఈ కార్యక్రమం రూపుదిద్దుకున్నట్టు సంస్థ ప్రకటించింది. రైతుల నమ్మకమైన 'నాటివో' ఇప్పుడు పిల్లలకూ తోడు దేశవ్యాప్తంగా వరి రైతుల్లో విశ్వసనీయత సంపాదించిన 'నాటివో' ప్యాక్‌ల విక్రయం నుంచి ఒక భాగాన్ని గ్రామీణ పిల్లల విద్య, నైపుణ్య కాకుండా, అనుభవ పరమైన నేర్పుతో పిల్లల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెంచడమే దీని లక్ష్యం. యువత సామర్థ్యానికి దారులు డిజిటల్ యుగంలో గ్రామీణ ప్రాంతాల్లో నేర్చుకునే అవకాశాల కొరతను పూడ్చేందుకు, ఈ కార్యక్రమం యోగా ద్వారా భావోద్వేగ వికాసం వ్యవసాయం, జీవవిజ్ఞానం వంటి స్టెమ్ అంశాల్లో ప్రాక్టికల్ శిక్షణ స్కేట్బోర్డింగ్ వంటి క్రీడల ద్వారా నాయకత్వం, అత్మవిశ్వాసం అందించనుంది. మొదటి దశలో 100 మంది పిల్లలు పాల్గొంటారు. ప్రోటోవిలేజ్‌తో




భాగస్వామ్యం ఇంటిగ్రేటర్ ఫౌండేషన్‌తో కలిసి రెండు వారాల శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. మెరుగ్గా రాణించే పిల్లలను వార్షిక ప్రదర్శనలో సత్కరించనున్నట్టు తెలిపారు. రైతుల నుండి సమాజాభివృద్ధి దిశగా ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో బలమైన పట్టు సాధించిన నాటివో, ఇప్పుడు రైతుల కొనుగోలు ద్వారా వారి పిల్లల భవిష్యత్తులో పెట్టుబడిని ప్రోత్సహిస్తోందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

# ఉద్యమకారులకే అర్హత వలసవాదులపై కఠిన వైఖరి

రవీందర్ యాదవ్ సంకేతాలు

– సర్వ డివిజన్లను కైవసం చేసుకునే లక్ష్యంతో బీఆర్ఎస్ ముందడుగు

**అస్త్రం, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ అభిప్రాయపడ్డారు. గతంలో 10 డివిజన్లలో 9 గెలుచుకున్న విషయం గుర్తుచేసిన ఆయన, తాజాగా పెరిగిన డివిజన్లతో కలిపి అన్నింటినీ బీఆర్ఎస్ తమ ఖాతాలో వేసుకుంటుందనే నమ్మకం పార్టీ శ్రేణుల్లో నెలకొంది అని స్పష్టం చేశారు. ఉద్యమకారులకే టికెట్లు ఇవ్వాలని నాయకుల వినతి రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల నేపథ్యంలో టికెట్ల విషయంపై స్థానిక నేతలు యువ నాయకులు రవీందర్ యాదవ్‌ను కలిసి పలు సూచనలు చేశారు. పార్టీ కోసం పనిచేసిన ఉద్యమకారులకే టికెట్లు ఇవ్వాలని, అధికారం కోల్పోయిన వెంటనే కాంగ్రెస్‌లో చేరిన వలసవాదులకు మళ్లీ అవకాశమిస్తే పార్టీకే నష్టం కలుగుతుందన్నారు. గతంలో కొన్ని చోట్ల జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చూడాలని స్థానిక నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. "విషయాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్తా" రవీందర్ యాదవ్‌రి ఆందోళనలపై స్పందించిన రవీందర్ యాదవ్ "పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి మీ సూచనలను నేరుగా తీసుకువెళ్తాను" అని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ కోవర్టులు, వలసవాదులు పార్టీకి భవిష్యత్తులో ఇబ్బందులు తెచ్చే అవకాశం ఉన్నట్లు స్థానిక నేతలు అభిప్రాయపడగా అటువంటి వారిపై పార్టీ ఇప్పటికే కఠిన వైఖరి అవలంబిస్తోంది"అని ఆయన తెలిపారు. "కష్టపడిన వారికి న్యాయం చేసేలా చర్యలు" పార్టీని నమ్మి, కష్టపడి నిలబడ్డ కార్యకర్తలకు టికెట్ల విషయంలో న్యాయం జరిగేలా తానూ ప్రత్యేకంగా కృషి చేస్తానని రవీందర్



యాదవ్ భరోసా ఇచ్చారు. "స్థానిక నాయకుల్లో కనిపిస్తున్న ఆందోళన సమంజసమే. అయితే పార్టీ కట్టుదిట్టంగా ముందుకు సాగుతోంది. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ మరింత బలంగా తిరిగి వస్తుంది అని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్ సిద్ధాంతాలతో ముందుకు వస్తున్నాం

**సామాన్యుడి అస్త్రం : ఇల్లందకుంట** బ్యాట్ గుర్తుకు మద్దతు ఇవ్వాలని పిలుపు ఇల్లందకుంట, బూజునూరు: బూజునూరు గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నానని అభ్యర్థి సరిగొమ్ముల శ్రీనివాస్ పేర్కొన్నారు. బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. గురువారం జరిగిన గ్రామ ప్రచారంలో ఎన్ఆర్ఐ సరిగొమ్ముల హరి ప్రసాద్ మాట్లాడుతూ, "ఓటు కత్తికన్నా పదునైనది. దాన్ని సరిగ్గా ఉపయోగిస్తే రాజులు అవుతారు, అమ్ముకుంటే బానిసలు అవుతారు అనే అంబేద్కర్ సందేశాన్ని గుర్తుంచుకోవాలి" అని ప్రజలకు అవగాహన కల్పించారు. దళితరత్న సరిగొమ్ముల మనోహర్ మాట్లాడుతూ, "డబ్బులు, మందు సీసాల కోసం ఓటు అమ్ముకోవద్దు. మన విలువలను దిగజార్చకూడదు. నైతిక విలువల కోసం నేను ముందుంటాను" అని తెలిపారు. గ్రామ అభివృద్ధికి కమ్యూనిటీ ఐక్యత ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. సర్పంచ్ అభ్యర్థి సరిగొమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, తమతో పాటు పోటీలో ఉన్న వార్డు సభ్యులను వివరించారు: 3వ వార్డు: సరిగొమ్ముల నాగరాజు 4వ వార్డు: సరిగొమ్ముల అంజలి అంజయ్య) 5వ వార్డు: సోమిడి రమేష్ 6వ వార్డు: సరిగొమ్ముల లత 7వ వార్డు: సరిగొమ్ముల జ్యోతి మనోహర్ (తులసి) మనోహర్ కుమార్) 8వ వార్డు: సరిగొమ్ముల లక్ష్మణ్ ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను గ్రామ అవసరాల ప్రకారం వినియోగించేందుకు తమ టీమ్ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. చిన్న, సన్నకారు రైతులకు పంచాయతీ తరపున హార్వెస్టర్ అందుబాటులోకి తీసుకురావడం, అలాగే మార్కెట్ యార్డ్‌లో పంటలను భద్రపరిచేందుకు కాంక్రీటు బేస్‌మెంట్ నిర్మించేందుకు కృషి చేస్తామని అన్నారు. గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని, బ్యాట్ గుర్తుకు ఓటు వేసి సర్పంచ్‌గా గెలిపించాలని సరిగొమ్ముల శ్రీనివాస్ కోరారు



## రాయదుర్గం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 15 లక్షల నిధులు



**అస్త్రం, శేరిలింగంపల్లి:** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించి రూ. 15 లక్షల మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్కి పంపిన పత్రాలను ఎమ్మెల్యే గాంధీ గురువారం కాలనీ అసోసియేషన్ సభ్యులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. చిన్న,చిన్న సమావేశాలు, సభలు, ఫంక్షన్లు నిర్వహించుకునేందుకు అనువుగా ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కాలనీ ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాయదుర్గం కాలనీ అభివృద్ధి కోసం తాను ప్రత్యేకంగా కృషి చేస్తానని, అవసరమైన మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ప్రజలకు ఎదైనా సమస్య వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరిస్తానని తెలిపారు. గచ్చిబౌలి డివిజన్, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజు, కాలనీ వాసులు ఇతరులు పాల్గొన్నారు.ద

## మియాపూర్‌లో పూజారి అరాచకం గర్భిణిపై దాడి

**అస్త్రం, మియాపూర్ :** కాళీమాత ఆలయం పరిసరాల్లో ఓ దళిత గర్భిణి మహిళపై పూజారి దాడి చేశాడన్న అంశం వెలుగులోకి రావడంతో మియాపూర్‌లో కలకలం రేగింది. పూజారి బి. సందీప్, అతని మిత్రుడు జి. శ్రవణ్ కుమార్‌పై ఆలయకమిటీతో పాటు బాధితురాలు మియాపూర్ పోలీసులకు పిర్యాదు చేసినట్లు సమాచారం. గర్భవతిపై దురుసు మాటలు దాడి చేసినట్టు పిర్యాదు : బుడగ జంగం వర్గానికి చెందిన వి. లక్ష్మి ప్రతిరోజూ ఆలయానికి వచ్చే భక్తుల వద్ద బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తోంది. ఆమె తెలిపిన వివరాల ప్రకారం కొద్ది రోజుల క్రితం, తాను గర్భవతని తెలిసినా పూజారి సందీప్ కాలితో తన్నడం, దుర్భాషలాడి, కర్రతో కొట్టాడని తీవ్ర ఆరోపణలు చేసింది. అది జరిగిన కొద్ది రోజులకే ఆమె ఆడపిల్లకు జన్మనిచ్చినప్పటికీ, శిశువు కొన్ని గంటల మృతి చెందినట్టు చెప్తున్నారు. చికిత్స చేసిన వైద్యులు కూడా "గర్భంలో ఉన్నపుడే బలమైన దెబ్బ తగిలినట్టే కనిపిస్తోంది" అని కుటుంబ సభ్యులకు సూచించినట్లు ఆలయకమిటీ వర్గాలు తెలిపాయి. పోలీసులకు సమాచారం చర్యలు శూన్యం: డిసెంబర్ 6న పూజారి సందీప్ తిరిగి ఆలయంలో పూజలు చేయడానికి రావడంతో బాధితురాలు వెంటనే మియాపూర్ పోలీసులకు ఫోన్ చేసింది. పెట్రోలింగ్ సిబ్బంది వచ్చి సందీప్‌తో మాట్లాడి వెళ్లిపోయారని, అయితే అతడి పై గానీ అతని మిత్రుడు శ్రవణ్‌పై గానీ కేసు నమోదు చేయలేదని బాధితురాలు కమిటీకి తెలిపింది. స్టేషన్ చుట్టూ తిరిగిన మహిళా పోలీస్ వారు చర్యలు తీసుకోరు అని భావించి తెలంగాణ ఎస్సి ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేసినట్టు తెలిపారు. "అరాచకానికి అడ్డుకట్ట వేస్తాం" కమిటీ భరోసా: బాధిత దళిత మహిళకు పూర్తిస్థాయి న్యాయం జరగేలా తనవంతు పాత్ర పోషిస్తామని ఆలయకమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై స్థానిక మహిళా సంఘాలు, దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.





## వరి కోయకాలు కాల్చొద్దు



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** పంటకు నష్టం భూమి ఉరత తగ్గిపోతుంది : ఏఈఏ సునీత ఇల్లంతకుంట: మల్యాల, లక్ష్మాజిపల్లి గ్రామాల్లో వరి కోత అనంతరం పంట పొలాలను హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి.సునీత గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవరి కోయకాలను కాల్చడం వలన భూమిలోని ఆర్గానిక్ కర్బనం తగ్గిపోవడం, పంటకు అవసరమైన సూక్ష్మజీవులు నశించడం, ఫలితంగా ఎరువుల గ్రహణశక్తి తగ్గిపోవడం జరుగుతుందని తెలిపారు. వరి కోయకాన్ని కాల్చకుండా, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రెండు బస్తాలు చల్లి, కలియదున్నితే పంట వ్యర్థాలు త్వరగా మురుగుతాయని చెప్పారు. అలాగే 'ప్రొఫైల్' వాడడం ద్వారా కూడా కోయకాల కుళ్లుదల వేగవంతమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి సంపత్ యాదవ్, రైతులు పాల్గొన్నారు

## మల్యాల గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**అస్త్రం ఇల్లందకుంట:** మల్యాల గ్రామంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. గురువారం రోజు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఆలూరి శ్రీను, అలాగే పలువురు బీఆర్ఎస్ బీజేపీ వార్డు సభ్యులు తమ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కొత్తగా చేరిన నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఈ నెల 17న జరిగే గ్రామ పంచాయతీ మూడవ విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని మరింత బలపర్చేలా కృషి చేయాలని కోరారు. పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్‌దేనని, అధికార పార్టీకి ఓటు వేస్తే గ్రామాభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. చేరికల కార్యక్రమంలో మల్యాల గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్‌పై పార్లమెంట్లో చర్చించాలి

**మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**

**బీసీ నేత ఎంపీ, ఆర్ కృష్ణయ్య గళం విప్పాలి**




**జగిత్యాల :** బీసీ రిజర్వేషన్ పై పార్లమెంట్లో చర్చించాలనిమాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిఅన్నారు.గురువారంజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు రిజర్వేషన్ అమలు కోసం కృషి చేయాలని అన్నారు.రిజర్వేషన్ 9వ షెడ్యూల్ లో చేర్చితేనే 42 శాతం రిజర్వేషన్ అమలు సాధ్యం అని తెలిపారు... రిజర్వేషన్లు స్థానిక సంస్థలకేపరిమితం కాదు,విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలులో ఉండాలని,అన్నారు 50 శాతం రిజర్వేషన్ పరిమితితొల గించేలాచర్యలు చేపట్టాలని అన్నారు. రాహుల్ గాంధీ,ఆలోచనతో 42 శాతం రిజర్వేషన్ తెరపైకి తీసుకువచ్చారన్నారు.,అన్ని రాజకీయ పార్టీలు 42 శాతం రిజర్వేషన్ కు అనుకూలంగా ఉంటుందన్నారు.42 శాతం రిజర్వేషన్ అమలు కోసం 9వ షెడ్యూల్ లో చేర్చాలని అన్నారు.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం మాదిరిగానే 42 శాతం రిజర్వేషన్లు అమలు అమలు చేయవలసి వస్తుందని అన్నారు., గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చేనిధులు పొందలేకపోతున్నామన్నారు. సామాజికంగా వెనకబాటు తనానికి గురి అవుతున్న బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా చూడాలన్నారు.అన్ని రాజకీయ పార్టీలు 42 శాతం రిజర్వేషన్ అమలుకు అనుకూలమని, చెబుతున్న నేపథ్యంలో రిజర్వేషన్లు అచరణలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని తెలిపారు.బలహీన వర్గాల తరపున ఆర్ .కృష్ణయ్య చేస్తున్న పోరాటం అభినందనీయం ఉన్నారు.అన్ని రాజకీయ పార్టీలను సమన్వయ పరిచి, లోకసభ, రాజ్యసభలో చర్చించే అంశంగా లేవనెత్తేలా,ఆర్ కృష్ణయ్య చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ స్థానిక సంస్థల కి పరిమితమైంది కాదన్నారు.శీతాకాల పార్లమెంటుసమావేశాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం చొరవ తీసుకోవాలని అన్నారు.బలహీన వర్గాల జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం,అన్ని రాజకీయ పార్టీలపై బాధ్యత ఉన్నదన్నారు.స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ,పాలనా కాలంలో కేంద్రం నుండి నేరుగా గ్రామపంచాయతీలకు నిధులు అందేలా చర్యలు చేపట్టారన్నారు, ఈ సమావేశంలో టి.పి.సి.సి. రాష్ట్ర కార్యదర్శి బండ శంకర్, పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్లు ఎలిగేటి నరసయ్య, అబ్దుల్ బారి, పుప్పాల అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ చందా రాధా కిషన్ రావు, తో పాటు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో మెదటి విడత పోలింగ్ నిర్వహణ పూర్తి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**వివిధ గ్రామాల్లో మెదటి విడత పోలింగ్ ప్రక్రియ పరిశీలన**



**జగిత్యాల :** జిల్లా లోమొదటి విడత 7 మండలాల్లోని గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.గురువారం మేడిపల్లి మండల కేంద్రంలోని కొండాపూర్ గ్రామం, భీమారం మండల కేంద్రంలోని కమ్మరిపేట, కోరుట్ల మండలంలోని సంగెం, నాగులపేట్, ఐలాపూర్ గ్రామాలు, మెట్ పెల్లి మండలంలోని వెల్లుల్ల, జగ్గసాగర్ గ్రామాలు, ఇబ్రహీంపట్నం మరియు మల్లాపూర్ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మెట్ పెల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ జిల్లా సాధారణ పరిశీలకులు జి. రమేష్ తో కలిసి పోలింగ్ జరుగుతున్న కేంద్రాలను పరిశీలించారు.ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీలో ఉన్న సర్పంచి, వార్డు సభ్యుల అభ్యర్థుల జాబితాను పరిశీలించారు. గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ల సంఖ్య పోలింగ్ శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒకటి తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం లోపలికి అనుమతించకూడదని ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, శ్రీనివాస్, ఎమ్మార్వో లు, ఎంపిడివోలు, తదితరులు ఉన్నారు. జిల్లాలో మొదటి విడత పోలింగ్ శాతం 77.68మొత్తం 2,18,194 ఓట్లలో పోలైన ఓట్లు 1,69,846జగిత్యాల జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి విడత ఎన్నికల పోలింగ్ 77.68 శాతం నమోదు అయింది. భీమారం, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, కోరుట్ల, మల్లాపూర్, మేడిపెల్లి, మెట్ పెల్లి మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు.7 మండలాల్లో కలిపి మొత్తం ఓట్లు 2,18,194 ఉండగా పోల్ 1,69,846 అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 77.68 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం..భీమారం మండలంలో మొత్తం ఓటర్లు 17,577మంది ఉండగా, 13,476 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 76.67 శాతం నమోదు అయింది.ఇబ్రహీంపట్నం మండలంలో మొత్తం ఓటర్లు 30,465 మంది ఉండగా, 23,802 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 78.13 శాతం నమోదు అయింది. కథలాపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 37,516 మంది ఉండగా, 28,042 మంది ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. 74.75 శాతం నమోదు అయింది.కోరుట్ల మండలంలో మొత్తం ఓటర్లు 31,243 మంది ఉండగా, 24,617 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 78.79 శాతం నమోదు అయింది.మల్లపూర్ మండలంలో మొత్తం ఓటర్లు 41,103 మంది ఉండగా, 32,913 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.07 శాతం నమోదు అయింది.మేడిపెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 24,251 మంది ఉండగా, 18,777 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.43 శాతం నమోదు అయింది. మెట్ పెల్లి మండలంలో మొత్తం ఓటర్లు 36,039 మంది ఉండగా, 27,859 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.3 శాతం నమోదు అయింది.

# ఫోన్ ట్యాపింగ్ ప్రభాకరరావును సరెండర్ కావాలని సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ :** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి నిందితుడుగా ఉన్నా మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు? సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. ఆయన శుక్రవారం జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్ లో సరెండర్ కావాలని ఆదేశించింది. కస్టోడియల్ విచారణ అవసరం అని తెలంగాణ పోలీసులు కోరారు. పధ్నాలుగు రోజుల పాటు విచారణకు కావాలని అడిగారు. గతంలో విచారణకు వచ్చినా.. సహకరించలేదని చెప్పారు. దాంతో సుప్రీంకోర్టు శుక్రవారం సరెండర్ కావాలని ప్రభాకర్ రావును ఆదేశించింది. ఆయనను ఫిజికల్ గా టార్చర్ చేయవద్దని ఆదేశించింది. మాజీ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్‌గా ఉన్న ప్రభాకర్ రావు, మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి మేలు చేకూర్చేందుకు రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారని పోలీసులు చెబుతున్నారు స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ ను ప్రభాకర్ రావు, గాఎ:లో రాజకీయ నిఘా కోసమే ఏర్పాటు చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ టీమ్‌ను సస్పెండెడ్ ఊఖ ప్రణీత్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, 56 మంది సిబ్బందితో రాజకీయ వ్యతిరేకులను టార్గెట్ చేశారు. ఈ టీమ్‌ను ప్రభాకర్ రావు నేరుగా పర్యవేక్షణ చేశారని పోలీసులు చెబుతున్నారు. టెలిగ్రాఫ్ యాక్ట్ ప్రకారం ఎఉఖ ర్యాంక్ అధికారి మాత్రమే ట్యాపింగ్ ఆర్డర్లు జారీ చేయగలడు. కానీ, ప్రభాకర్ రావు అనీూ (చీఫ్ ఆఫ్ ఆపరేషన్స్) పదవిలో ఎఉఖ సమాన అధికారాలను



ఉపయోగించి, వివిధ మార్గాల నుంచి పౌరుల ఫోన్‌లను ట్యాప్ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లుగా గుర్తించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవారిని టార్గెట్ చేసి, వారి సంభాషణలు, ప్రొఫైల్స్, డబ్బు బదిలీలు మొదలైనవి ట్రాక్ చేశారు. అరెస్ట్ అయిన అధికారుల ప్రణీత్ రావు, భుజంగ రావు, తిరుపతి అన్నా కన్ఫెషన్ స్టేట్‌మెంట్‌ల ప్రకారం, ఈ ఆపరేషన్‌లు ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు జరిగాయి. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభాకర్ రావు గాూ సిబ్బందికి రాజకీయ ప్రొఫైల్స్, హార్డ్ డిస్కులు, ఎలక్ట్రానిక్ డేటాను నాశనం చేయమని ఆదేశించాడు. తన ఇంట్లో కూడా అన్ని సాక్ష్యాలను క్లీన్ చేసి అమెరికాకు వెళ్లారు. కేసు నమోదు అయిన తర్వాత ఆయన ఇండియాకు రాలేదు. పరారీలో ఉన్న నేరస్తుడిగా ప్రకటించాడనికి ఏర్పాట్లు పూర్తయిన తర్వాత సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి అరెస్టు కాకుండా .. విచారణకు హాజరయ్యేలా అంగీకరించిన తర్వాతనే వచ్చారు అప్పటికే ఆయన పాస్ పోర్టును రద్దు చేశారు. కొత్త పాస్ పోర్టును మంజూరు చేయించుకుని వచ్చారు. ప్రభాకర్ రావు 2025 జూన్‌లో అమెరికా నుంచి తిరిగి వచ్చినప్పటికీ, తిఅశ్రీనీబీట అకౌంట్ల పాస్‌వర్డులు ఇవ్వడం, పూర్తి సహకారం చేయడం వంటి విషయాల్లో ఇంకా పూర్తిగా సహకరించడం లేదని పోలీసులు సుప్రీం కోర్టులో తెలిపారు. గతంలో పాస్ వర్డ్‌లు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించంది. ఆయన సహకరించకపోవడంతో.. సరెండర్ కావాలని ఆదేశాలు జారీ చేసింది.

## సిరిసిల్ల జిల్లాలో మొదటి ఫేజ్ పోలింగ్ శాతం 79.57

**మొత్తం 1,11,148 ఓట్లలో పోలైన ఓట్లు 88,442**

**రాజన్న సిరిసిల్ల :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ ఎన్నికల పోలింగ్ 79.57 శాతం నమోదు అయింది చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి, వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ మండలాల్లో గురువారం పోలింగ్ నిర్వహించారు. ఐదు మండలాల్లో కలిపి మొత్తం 1,11,148 ఓట్లు ఉండగా, 88,442 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 79.57 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం.....వేములవాడ రూరల్ మండలంలో మొత్తం ఓటర్లు 18,825 మంది ఉండగా, 15,525మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.47 శాతం నమోదు అయింది.కోనరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 34,641 మంది ఉండగా, 28,420 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 82.04 శాతం నమోదు అయింది. చందుర్తి మండలంలో మొత్తం ఓటర్లు 28,094 మంది ఉండగా, 21,823 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.68శాతం నమోదు అయింది.వేములవాడ అర్బన్ మండలంలో మొత్తం ఓటర్లు 18,492మంది ఉండగా, 14,687 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.42 శాతం నమోదు అయింది.రుద్రంగి మండలంలో మొత్తం ఓటర్లు 11,096 మంది ఉండగా, 7,987 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు 71.98 శాతం నమోదు అయిందని అధికారులు తెలిపారు

## 2 నిమిషాల పాటు దంతాలను బ్రష్‌తో తోమాలి

**సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి**

**హైదరాబాద్ :** అందమైన దంతాల వరుస కావాలన్నా.. దంతాలు మిల మిలలాడుతూ మెరవాలన్నా.. ఎవరైనా ఏం చేయాలి? దంతాలను సరిగ్గా తోమాలి. శుభ్రం చేసుకోవాలి. అంతే..! కానీ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అధిక శాతం మంది దంతాలను సరిగ్గా తోమడం లేదట. నిత్యం రెండు సార్లు దంతధావనం చేయాలని డెంటిస్టులు చెబుతున్నా, కనీసం ఒక్కసారి తోమినప్పుడు కూడా దంతాలను ఎవరూ సరిగ్గా శుభ్రం చేసుకోవడం లేదట. దీని వల్ల అనేక దంత సమస్యల బారిన పడాల్సి వస్తుందని వారు అంటున్నారు. ఈ క్రమంలో దంత సంరక్షణ కోసం ఉపయోగించే టూత్‌బ్రష్ పట్ల కూడా కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి

సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి. ఎందుకంటే హార్డ్ బ్రిజిల్స్ దంతాలకు, చిగుళ్లకు హాని కలిగిస్తాయి. కాబట్టి సాఫ్ట్, అల్ట్రా సాఫ్ట్ అని రాసి ఉన్న టూత్‌బ్రష్‌లను మాత్రమే వాడాలి. కనీసం 3, 4 నెలలకోసారి అయినా టూత్ బ్రష్‌లను మార్చాలి. లేదంటే వాటిలో బాక్టీరియా పెరిగిపోయి అవి నేరుగా మన జీర్ణాశయంలోకి వెళ్లి ఇతర అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. అయితే ఫ్లూ జ్వరం, దగ్గు, జలుబు వంటివి వచ్చినప్పుడు కూడా టూత్‌బ్రష్‌లను మార్చాలి. ఎందుకంటే అవి తగ్గాక కూడా బాక్టీరియా ఆ బ్రష్‌లలో అలాగే ఉంటుంది. దీంతో మళ్లీ మనకు ఆ అనారోగ్యాలు కలిగేందుకు అవకాశం ఉంటుంది. చాలా మందికి టూత్‌బ్రష్‌లను బాత్‌రూంలలో పెట్టడం అలవాటు. అయితే ఆ అలవాటును ఇప్పుడైనా మానండి. ఎందుకంటే బాత్‌రూంలలో ఉండే హానికరమైన బాక్టీరియా మన టూత్‌బ్రష్‌ల పైకి సులభంగా చేరుతుంది. దీని వల్ల కూడా మన ఆరోగ్యం చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి వాష్‌రూంలలో టూత్‌బ్రష్‌లను ఉంచకూడదు.

**ఇతరుల టూత్ బ్రష్‌లతో కలిపి ఉంచకూడదు**

ఒకే బాక్స్‌లో అన్ని టూత్‌బ్రష్‌లను కూడా ఉంచకూడదు. లేదంటే ఇతరుల బ్రష్‌లలో ఉండే బాక్టీరియా మన బ్రష్‌లపై కూడా చేరేందుకు అవకాశం ఉంటుంది. మన నోట్లో ఎల్లప్పుడూ 200 నుంచి 500 రకాల బాక్టీరియా నివాసం ఉంటుందట. దీన్ని నివారించాలంటే రోజుకి కనీసం 2 సార్లు, ప్రతి సారి 2 నిమిషాల పాటు దంతాలను తోముకోవాలట. అలా తోముకోకపోతే బాక్టీరియా మొత్తం అలాగే ఉండి నోటి దుర్వాసన, దంత క్షయం వంటి సమస్యలు వస్తాయి. టూత్‌బ్రష్‌పై ఎలాంటి క్యాప్ ఉంచకూడదు. దీని వల్ల బ్రిజిల్స్‌పై బాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది మన దంతాలకు సమస్యలను కలగజేస్తుంది. ఇక ఓ సంస్థ చేపట్టిన సర్వే ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజల్లో అధిక శాతం మంది నిత్యం 45 నుంచి 70 సెకండ్లలోపే దంతాలను తోమడం ముగించేస్తారని తేలింది. కానీ తప్పనిసరిగా 2 నిమిషాల పాటు దంతాలను తోమాల్సిందేనని దంత వైద్యులు చెబుతున్నారు

## తొలి విడత పంచాయతీ ఎన్నికలలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ హవా

**హైదరాబాద్ :** తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది తొలి స్థానంలో ఉంది. కాంగ్రెస్ ఇప్పటి వరకు 662, స్థానాలలో గెలుపొందగా బిఆర్ఎస్ 259 , బిజెపి 51 , ఇతరులు152 స్థానాలలో విజయం సాధించారు. వార్డు మెంబర్లలో కాంగ్రెస్ 11230 స్థానాలలో గెలుపొందగా బిఆర్ఎస్ 5000, బిజెపి 2000, ఇతరలు 7500 స్థానాలలో విజయ దుందుభి మోగించారు. కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. ఇతరుల స్థానాలలో గెలిచిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.

## ఫ్రిడ్జ్ పేలి తల్లీకుమారుడు మృతి

**గద్వాల్ :** ఫ్రిడ్జ్ పేలి తల్లీకుమారుడు మృతి చెందిన సంఘటన జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండో రోజుల క్రితం ఓ ఇంట్లో ఫ్రిడ్జ్ పేలడంతో ఇద్దరు మహిళలు, ఓ బాలుడు గాయపడ్డాడు. వెంటనే ముగ్గురిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఐసియులో చికిత్స పొందుతూ తల్లీకుమారుడు చనిపోయాడు. గోడకు 20 సెంటీ మీటర్ల దూరంలో ఫ్రిడ్జ్‌ను ఉంచడంతో పాటు వెంటిలేషన్ ఉండేలా చూసుకోవాలని ఎలక్ట్రానిక్ నిపుణులు చెబుతున్నారు. వైరింగ్, ప్లగ్స్ ఎప్పటికప్పుడు చెక్ చేయాలని తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## దుబాయి నుంచి కోమా పేషెంట్‌ను తెప్పించండి

**దుబాయిలో కోమాలో జగిత్యాల జిల్లావాసి**

**స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై విభాగం**

**నిమ్స్ లో వైద్య చికిత్సకు జి. చిన్నారెడ్డి హామీ**

**జగిత్యాల :** దుబాయిలో కోమాలో ఉన్న తన భర్త ఆరెల్లి గంగరాజంను ఇండియాకు తెప్పించాలని జగిత్యాల జిల్లా, జగిత్యాల రూరల్ మండలం పొలాసకు చెందిన రాజవ్వ ఇటీవల హైదరాబాద్ బేగంపేట ప్రజా భవన్ లో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట దరఖాస్తు చేశారు. గుండె సంబంధిత ఆరోగ్య సమస్యతో అకస్మాతుగా అపస్మారక స్థితిలోకి జారిన గంగరాజం (64) నవంబర్ 12 నుంచి దుబాయి అల్-గెసిస్ లోని ఆస్టర్ హాస్పిటల్ లో కోమాలో ఉన్నాడు. వెంటనే స్పందించిన తెలంగాణ ప్రభుత్వ జిఏడి ఎన్నారై విభాగం దుబాయి లోని ఇండియన్ కాన్సులేట్ తో సంప్రదింపులు జరిపింది. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి సహకారంతో, పేషెంట్ కుటుంబ సభ్యులు సీఎం ప్రజావాణి ఇంచార్జి, తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డా. జి. చిన్నారెడ్డిని కలిశారు. పేషేంట్ దుబాయి నుంచి హైదరాబాద్ చేరుకున్న తర్వాత నిమ్స్ హాస్పిటల్ లో వైద్యం అందించాలని అయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

## కొండగట్టులో అగ్ని ప్రమాద బాధితులకు జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం సభ్యుల చేయుత


**జగిత్యాల :** బ్రతుకు దెరువు కోసం కొండగట్టుకు వచ్చి చిన్న దుకాణాల్లో బొమ్మలు, గాజులు, పిల్లలకు ఆట వస్తువులు అమ్మి జీవనోపాది పొందుతున్న కుటుంబాలు గతకొద్ది రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రులైన వారికి మెము సైతం ఉన్నామంటూ జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం సభ్యులు తోపాటు అనుబంధ హోల్ సేల్ వ్యాపారస్తులు చేయూత అందజేశారు, లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అద్యక్షులు దీటి అజయ్య పటేల్ ఆధ్వర్యంలో కట్టుబట్టలతో నిరాశ్రులైన 8 కుటుంబాలతో పాటు మరియు మిగతా 15 కుటుంబాలకు కూడా లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ జగిత్యాల తరపున వారికి నిత్యవసర వస్తువులు అందజేశారు.

# భయపెట్టే ‘ఈషా’



హర్రర్ థ్రిల్లర్ ‘ఈషా’ చిత్రాన్ని వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీవాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీవాస్ ఈనెల 25న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. అఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. కెఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ,’ఇది కేవలం హర్రర్ మాత్రమే కాకుండా థ్రిల్లర్ మూవీ కూడా’ అని తెలిపారు. ‘ఈ సినిమాతో కచ్చితంగా భయపెడతాం. సినిమా చూసి రాత్రి పూట ఆంజనేయ దండకం చదువుతారు’ అని బన్నీవాస్ చెప్పారు. ‘సినిమా చూసి భయపడని వారు నాకు కాల్ చేయండి. శ్రీనివాస్ ‘ఈషా’ని అద్భుతంగా తెరకెక్కించారు’ అని వంశీ నందిపాటి చెప్పారు. హీరో త్రిగుణ్, హెబ్బా పటేల్, దర్శకుడు శ్రీనివాస్ మన్నె, నిర్మాత హేమ వెంకటేశ్వర రావు, మ్యూజిక్ డైరెక్టర్ ఆర్ఆర్ ధ్రువన్, కెమెరామెన్ సంతోష్ తదితరులు ఈ వేడుకలో పాల్గొని చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

# అద్దం ముందు భార్యాభర్తల రొమాన్స్




మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’ సంక్రాంతికి రిలీజ్ కాబోతోంది.శ్రీవాఎస్ఎల్ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ , డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఫస్ట్ సింగిల్ ‘బెల్లా బెల్లా’ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ప్రోమోతో టీజ్ చేసిన తర్వాత మేకర్స్ సెకండ్ సింగిల్ ‘అద్దం ముందు’ లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. భీమ్స్ సిసిరోలియ ఓ మధురమైన మెలోడియస్ ట్రాక్‌ను అందించారు. మనసును హత్తుకునే బీట్‌లు, శ్రేయా ఘోషాల్ ఆకట్టుకునే వాయిస్ పాటను మరింత మ్యాజికల్‌గా మార్చాయి. కపిల్ కపిలన్ వాయిస్ మాధుర్యాన్ని పెంచింది. ప్రేమలో ఉన్న జంటల మనసుల మాటలను చంద్రబోస్ అద్భుతంగా రాశారు. ఒకరి కోసం ఒకరు మాత్రమే ఉన్నట్టుగా వారి ప్రేమలో ప్రతి క్షణాన్ని ఆప్యాయంగా, ఆత్మీయంగా చిత్రీకరించిన.. ‘అద్దం ముందు’ సాంగ్ హస్బెండ్-వైఫ్ తమ ప్రేమను వ్యక్తం చేసుకునే అద్భుతమైన మెలోడీ సాంగ్‌గా అలరిస్తోంది. ఇక ఈ సాంగ్ విజువల్ ఫీస్ట్‌లా ఉండగా.. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ, యూరప్ అందమైన లొకేషన్ల మధ్య తెరకెక్కిన ఈ పాటలో రవితేజ-డింపుల్ హయాతి కెమిస్ట్రీ అదిరిపోయింది. వారి రొమాంటిక్ మోమెంట్స్, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్, ప్లేఫుల్ ఇంటరాక్షన్స్ ఇవన్నీ కలిసి పాట కన్నులపండగలా ఉంది.

# మా అమ్మ మాట నిజమైంది



నటి పూర్ణ అవును, సీమటపాకాయ్ వంటి సినిమాలతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత ‘అఖండ’లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి బ్లాక్ బస్టర్ హిట్ సాధించి తన పాపులారిటీని పెంచుకుంది. ఒకవైపు సినిమాలు చేస్తూనే మరోవైపు డ్యాన్స్ షోలకు జడ్జిగా చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇక కెరీర్ పీక్స్‌లో ఉండగానే.. 2022లో అక్టోబర్‌లో దుబాయ్‌కి చెందిన జేబీఎస్ గ్రూప్ ఫౌండర్ షనిద్ అసిఫ్ ఆలీని పెళ్లి చేసుకుంది. వీరికి ఓ కొడుకు కూడా ఉన్నాడు. ఇక పెళ్లి తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చిన పూర్ణ మళ్ళీ ‘గుంటూరు కారం’ మూవీలో కుర్చీ మడతపెట్టి సాంగ్‌తో రీఎంట్రీ ఇచ్చి దుమ్మురేపింది. ప్రస్తుతం పలు ప్రాజెక్ట్స్‌లో నటిస్తున్న పూర్ణ రియాలిటీ షోస్‌లో పాల్గొంటుంది. తాజాగా, పూర్ణ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. చాలా ఏళ్ల తర్వాత మళ్లీ తన శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఇవ్వడంతో తన అనుభవాన్ని పంచుకుంటూ.. ”మా అమ్మ కృషి, ప్రోత్సాహం వల్లే నేను డ్యాన్సర్‌గా మారాను. పెళ్లి చేసుకునేటప్పుడు కూడా మా అమ్మ లాగా నా నృత్యానికి మద్దతు ఇచ్చే పార్ట్‌నర్ ఇవ్వాలని దేవుడిని కోరుకున్నాను. నువ్వు కోరుకున్న కలలు నెరవేరేలా చూసే వ్యక్తి నీకు భర్తగా రావాలి అని మా అమ్మ నన్ను ఆశీర్వదించింది. అటు అమ్మ కల, ఇటు నా కల భగవంతుడు నిజం చేశాడు. నా భర్త సాంప్రదాయ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ నా నృత్యానికి సపోర్ట్‌గా నిలిచారు. కులం, నేపథ్యం తేడాలు పట్టించుకోకుండా ఒక మనిషిగా, ప్రేమ, గౌరవం చూపించే ఆయన మంచి మనసుకు నేను ధన్యురాలిని” అని రాసుకొచ్చింది. ఇక అది చూసిన నెటిజన్లు పూర్ణ భర్తపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి పర్ఫార్మెన్స్‌లు ఇంకా చాలా చేయాలని కామెంట్లు పెడుతున్నారు.



# అఖండ 2’కు జరిగినట్లే కార్తీ మూవీకి కూడా?

గతవారం సరిగ్గా థియేటర్లలో విడుదలకు కొన్ని గంటలు ఉందనగా బాలకృష్ణ ‘అఖండ 2’ వాయిదా పడింది. ఈ చిత్ర నిర్మాతలు.. గతంలో తీసుకున్న డబ్బుని ఈరోస్ సంస్థకు సకాలంలో చెల్లించకపోవడమే దీనికి కారణం. అయితే కోర్ట్ బయటే సమస్య పరిష్కారమైంది. డబ్బంతా నిర్మాతలు చెల్లించడంతో అఖండ సీక్వెల్‌కి మార్గం సుగమమైంది. సేమ్ దీనిలానే కార్తీ చిత్రం కూడా రిలీజ్‌కి రోజు ముందు వాయిదా పడింది. కార్తీ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ ‘వా వాతియర్’. తెలుగులో ‘అన్నగారు వస్తారు’ పేరుతో రిలీజ్ ప్లాన్ చేశారు. లెక్క ప్రకారం గతవారమే విడుదల కావాల్సింది. కానీ చిత్ర నిర్మాత జ్ఞానవేల్ రాజా.. కొన్నేళ్ల క్రితం అర్జున్ లాల్ సుందర్ దాస్ అనే వ్యక్తి దగ్గర రూ.10 కోట్ల వరకు ఫైనాన్స్ తీసుకున్నారు. కానీ ఆ మొతాన్ని తిరిగి చెల్లించలేకపోయారు. దీంతో వడ్డీలతో కలిపి ఆ మొత్తం ఇప్పుడు రూ.21.78 కోట్లకు చేరుకుంది. కొన్నిరోజుల క్రితమే అర్జున్.. మద్రాస్ హైకోర్టుని ఆశ్రయించారు. దీంతో నిర్మాత జ్ఞానవేల్ రాజా.. అర్జున్ లాల్‌కి మొత్తం చెల్లించాలని గతవారమే ఆదేశించింది. ఇప్పుడు మళ్లీ అదే విషయాన్ని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. సదరు మొత్తాన్ని చెల్లించేవరకు సినిమాని విడుదల చేయడానికి వీల్లేదంటూ ఆదేశాలు జారీ చేసింది. మరి జ్ఞానవేల్ రాజా.. ఈ మొత్తాన్ని రేపటిలోపు(డిసెంబరు 12) కడతారా లేదా అనేది చూడాలి? చూస్తుంటే ‘అన్నగారు వస్తారు’ వాయిదా పడినట్లే అనిపిస్తుంది. అన్నీ క్లియర్ అయిపోతే శనివారం (డిసెంబరు 13) విడుదల చేసే ప్లాన్‌లో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. కార్తీ, కృతిశెట్టి హీరోహీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించారు. రెండేళ్ల క్రితమే షూటింగ్ మొదలైనప్పటికీ అనివార్య కారణాల వల్ల రిలీజ్ ఆలస్యమవుతూ వచ్చింది. తీరా ఇప్పుడు విడుదల చేసేందుకు సిద్ధమైతే పాత అప్పుల కారణంగా కోర్ట్.. రిలీజ్‌పై స్టే విధించింది. మరి ఇప్పుడు నిర్మాత జ్ఞానవేల్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి?

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.